DD9 వాస్తవాలు పలుకు

TGTEL/26/A2635

వార్త

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ | సంపుటి: 06 | సంచిక: 135 | 26-09-2026 | శనివారం | పేజీలు: 10 | వెల: 3/-

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు



మహిళల ఆర్థిక స్వావలంబనే ధ్యేయం
15 లక్షల కొత్త రేషన్ కార్డులు మంజూరు
స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం
రేషన్ కార్డు.. బియ్యానికే కాదు
ఆరోగ్యశ్రీ.. ఆదాయ ధ్రువీకరణకు కీలకం
మహిళల పేరిటే రేషన్ కార్డులు
ఇందిరమ్మ ఇళ్లలోనూ
మహిళలకే ప్రాధాన్యం
మహిళలకు గౌరవం..
స్వేచ్ఛ.. ఆర్థిక స్వావలంబన
సీఎం ఆలోచన
మేరకు సంక్షేమ పథకాలు

3

సీఈసీ రాజీనామా చేయాలి

- కాంగ్రెస్ డిమాండ్.. దేశవ్యాప్తంగా నిరసనలు
- -ఎస్ఐఆర్‌పై ఈసీల అభ్యంతరాల నేపథ్యంలో ఆందోళనలు
- ఎన్నికల సంఘం కార్యాలయం వైపు దూసుకెళ్లిన కాంగ్రెస్ నేతలు
- ఢిల్లీలో కార్యకర్తలను అడ్డుకున్న పోలీసులు
- బారికేడ్లు తొలగించేందుకు యత్నించిన ఆందోళనకారులు
- ఇరువర్గాల మధ్య తోపులాట
- జ్ఞానేశ్ కుమార్ మాస్క్‌లతో యూత్ కాంగ్రెస్ నిరసన
- అసోంలో గౌరవ్ గొగోయ్ సహా పలువురి నిర్బంధం

2

13 కోట్ల ఓట్ల తొలగింపు వెనుక బీజేపీ కుట్ర..

ఈసీ తీరుపై ఎంపీ చామల ఫైర్
సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై తీవ్ర విమర్శలు
జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలంటూ డిమాండ్
ఎన్నికల కమిషన్ ఎంపికపై అభ్యంతరాలు
సీఈసీ నియామక విధానంపై కాంగ్రెస్ ప్రశ్నలు
సీజేఐని ఎందుకు తప్పించారంటూ నిలదీత
ఎంపిక ప్రక్రియ నుంచే వివాదం మొదలైందా?
ఈసీపై రాజకీయ నియంత్రణ ఆరోపణలు
మోదీ–షాపై ఎంపీ చామల ఆరోపణలు
ఎన్నికల సంఘం స్వతంత్రతపై చర్చ
సీఈసీ నియామక చట్టంపై విపక్షాల అభ్యంతరాలు
ఈసీ వ్యవహారశైలిపై దేశవ్యాప్తంగా చర్చ

హైదరాబాద్, (డీడీ9వార్త):
కేంద్ర ఎన్నికల సంఘం (ECI) తీరుపై, ప్రధాన ఎన్నికల కమిషనర్ (CEC) జ్ఞానేశ్ కుమార్‌పై భువనగిరి లోకసభ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దేశవ్యాప్తంగా మిగతా 2లో..





గుండారాజ్యం నుంచి గ్లోబల్ హబ్‌గా యూపీ

- మాఫియాను తుడిచేశాం..
- పెట్టుబడులకు అనుకూల వాతావరణం: అమిత్ షా
- మాఫియాను పూర్తిగా అణచివేశామని వ్యాఖ్య
- యోగీ పాలనలో శాంతిభద్రతల పునరుద్ధరణ
- పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడిందని వెల్లడి
- 2017కు ముందు పరిస్థితులను గుర్తుచేసిన అమిత్ షా
- లఖ్‌నవూకు బదులు ఢిల్లీకి తరలిన ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్
- నేడు యూపీలో మారిన పరిస్థితులని వ్యాఖ్య
- డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతో మార్పు వచ్చిందని వెల్లడి
- యూపీ 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం



మాజీ సీఎం కేసీఆర్‌కు నోటీసులు ఇస్తారా?

భూ అక్రమాలపై ప్రత్యేక కమిటీ
దేవసేన నేతృత్వంలో విచారణ షురూ
కేసీఆర్ భూములపై ఫోకస్?
ఎర్రవల్లిలో ఇప్పటికే సర్వే
ఫామ్‌హౌస్
చుట్టూ భూముల లెక్కలు
కేసీఆర్‌కు నోటీసులు ఇస్తారా?
భూ రికార్డులు
సమర్పించాలని ఆదేశాలు?
ఓవర్‌ల్యాపింగ్ భూములపై ఆరా
సీలింగ్ యాక్ట్ అమలుపైనా దృష్టి
ధరణి మాడ్యూల్
దుర్వినియోగంపై దర్యాప్తు
అసైన్డ్, భూదాన్ భూములపై విచారణ
మల్లన్నసాగర్.. మిడ్‌మానేరు
భూసేకరణపై ఫోకస్
భూముల సరిహద్దులపై సమగ్ర సర్వే
కలెక్టర్లతో కలిసి
రెవెన్యూ యంత్రాంగం
నిబంధనల మేరకే చర్యలకు కసరత్తు
బాధ్యులను గుర్తించే దిశగా కమిటీ

హైదరాబాద్, (డీడీ9వార్త):
తెలంగాణలో గత ప్రభుత్వ హయాంలో పలు భూ అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలు జరిగాయన్న ఆరోపణలున్నాయి. వాటిపై విచారణ కోసం తాజాగా ప్రత్యేక కమిటీ వేసింది రాష్ట్ర ప్రభుత్వం. సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ దేవసేన చైర్‌పర్సన్‌గా, రాజీవ్‌గాంధీ హనుమంతు కన్వీనర్‌గా, సందీప్ కుమార్ ఝా సభ్యుడిగా ఉన్నతస్థాయి కమిటీని నియమించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు, గంగుల కమలాకర్, జగదీశ్వర్ రెడ్డితో పాటు వారి కుటుంబ సభ్యులకు

ముగిసిన మహా నిమజ్జనం

గంగమ్మ ఒడికి ఖైరతాబాద్ బడా గణపతి..



బడా గణపతి నిమజ్జనం ప్రశాంతంగా పూర్తి
ఎన్టీఆర్ మార్గ్ క్రేన్ నంబర్ 4 వద్ద నిమజ్జన ప్రక్రియ
భారీ క్రేన్ల సాయంతో
గణనాథుడిని సాగనంపిన అధికారులు
మధ్యాహ్నం 2.15 గంటలకు
పూర్తయిన నిమజ్జన కార్యక్రమం
లక్షలాది భక్తుల నడుమ
సాగిన గణేశ్ నిమజ్జనోత్సవం
ఖైరతాబాద్ నుంచి హుస్సేన్‌సాగర్
వరకు భక్తజన సందోహం
వినాయక నామస్మరణతో మార్మోగిన హైదరాబాద్
నిమజ్జనానికి భారీగా తరలివచ్చిన భక్తులు
ట్రాఫిక్ నియంత్రణకు పోలీసుల విస్తృత ఏర్పాట్లు
హైదరాబాద్ పోలీసుల డ్రోన్ వీడియో వైరల్

హైదరాబాద్, (డీడీ9వార్త):
హైదరాబాద్‌లో అత్యంత వైభవంగా జరిగే ఖైరతాబాద్ బడా గణపతి నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. నగరంలోని ఎన్టీఆర్ మార్గ్ వద్ద ఏర్పాటు చేసిన క్రేన్ నంబర్ 4 వద్ద భారీ క్రేన్ల సాయంతో గణనాథుడిని హుస్సేన్‌సాగర్‌లో మిగతా 2లో..

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

రూ.70 లక్షల
విలువైన చెక్కుల పంపిణీ
కళ్యాణ లక్ష్మి..
సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత
అర్హులైన పేదలందరికీ
ఇందిరమ్మ ఇళ్లు
రెండో విడతలో
మరింత మందికి ఇళ్లు
సన్నబియ్యం..
ఉచిత బస్సు ప్రయాణం
దసరాకు ఇందిరమ్మ చీరల పంపిణీ
ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం
అభివృద్ధి.. సంక్షేమంపై ప్రత్యేక దృష్టి
పెగడపల్లిలో
లబ్ధిదారులకు మంత్రి భరోసా



ఓట్ల తొలగింపుపై బీజేపీ కుట్ర..

- అర్హులైన ఓటర్లకూ నోటీసులిస్తున్నారని విమర్శ
- గతంలో పలుమార్లు ఓటు వేసిన వారినీ ఇబ్బంది పెడుతున్నారని ఆరోపణ
- సీఈసీ పదవి నుంచి జ్ఞానేశ్ కుమార్ తప్పుకోవాలని డిమాండ్
- అర్హులందరికీ ఓటు హక్కు ఉండాలన్న మహేశ్ గౌడ్

హైదరాబాద్, (డీడీ9వార్త):
అర్హులైన ఓటర్ల పేర్లను తొలగిస్తూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్రలకు పాల్పడుతోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. పౌరులకు నోటీసులు ఇచ్చి ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. నిజామాబాద్‌లో గణేశ్ నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ డిమాండ్ చేసినట్టుగా ఎన్నికల సంఘం ప్రధాన అధికారి వెంటనే పదవి నుంచి తప్పుకోవాలని అన్నారు. లేకపోతే వారిని ప్రభుత్వం అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.
ఈ దేశంలో పుట్టిన పౌరులకు, గతంలో మిగతా 2లో..



ఎన్నికల్లో పోటీ చేయొద్దు

- విపక్షాలకు సీజేపీ చీఫ్ అభిజిత్ దీపే సూచన
- ఎన్నికల్లో రిగ్గింగ్ జరుగుతోందని ఆరోపణ
- అవకతవకలపై విపక్షాల వైఖరిని ప్రశ్నించిన దీపే
- ఎన్నికల్లో పోటీ చేస్తే ప్రజల్లో తప్పుడు సంకేతం అన్న అభిప్రాయం
- రాజకీయ ప్రయోజనాల కంటే ప్రజాస్వామ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచన
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు డిమాండ్
- 24 గంటల్లో రాజీనామా చేయాలని డిమాండ్
- లేకపోతే జంతర్ మంతర్ వద్ద ఆందోళనకు పిలుపు
- అక్టోబర్ 2 నుంచి 'జంతర్ మంతర్ 2.0'




హైదరాబాద్, (డీడీ9వార్త):
ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు జరుగుతున్నాయని భావిస్తే ప్రతిపక్షాలు ఇకపై ఎన్నికల్లో పోటీ చేయొద్దని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) చీఫ్ అభిజిత్ దీపే సూచించారు. ఎన్నికల్లో రిగ్గింగ్ జరుగుతోందని ఆరోపిస్తున్న విపక్షాలు.. అదే ఎన్నికల్లో ఎందుకు పోటీ చేస్తున్నాయని ప్రశ్నించారు.
ఎన్నికల ప్రక్రియపై నమ్మకం లేదని చెబుతూ.. అదే వ్యవస్థలో కొనసాగడం సరైన విధానం కాదని మిగతా 2లో..

బాలాపూర్ లడ్డూ రూ.39 లక్షలు

రికార్డు ధర పలికిన గణేశుడి లడ్డూ
వనస్థలిపురం సాహెబ్‌నగర్‌కు
చెందిన ప్రణీత్‌రెడ్డి సొంతంవేలంలో 8 మంది పేర్ల నమోదు
రూ.35 లక్షల నుంచి పెరిగిన ధర
గతేడాది రూ.35 లక్షలు పలికిన లడ్డూ
21 కిలోల లడ్డూకు భారీ డిమాండ్
బాలాపూర్ లడ్డూకు ప్రత్యేక గుర్తింపు
లడ్డూ దక్కితే శుభం, ఐశ్వర్యం కలుగుతాయని భక్తుల నమ్మకం
ఏటా వేలంలో పెరుగుతున్న లడ్డూ ధర
వినాయక ఉత్సవాల్లో బాలాపూర్‌కు ప్రత్యేక స్థానం

3





తీవ్ర వాయుగుండం బలహీనం

మరో రెండు రోజులు వర్షాలు

వాయుగుండంగా మారిన తీవ్ర వాయుగుండం
రానున్న 12 గంటల్లో అల్పపీడనంగా మారే అవకాశం
విశాఖ సమీపంలో తీరం దాటిన తీవ్ర వాయుగుండం
ఐదు రోజులుగా కురిసిన వర్షా లకు తగ్గుముఖం
వాయవ్య దిశగా పయనిస్తున్న వాయుగుండం
దక్షిణ ఒడిశా, ఛత్తీస్‌గఢ్ వైపు కదలిక
కోస్తాంధ్రలో మరో రెండు రోజుల పాటు వర్షా లు
ఉరుములు, మెరుపులతో వర్షా లు కురిసే అవకాశం
ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచన
వాతావరణ పరిస్థితులపై కొనసాగుతున్న పర్యవేక్షణ

హైదరాబాద్, (డీడీ9వార్త):
బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం క్రమంగా బలహీనపడుతోంది. విశాఖ సమీపంలో తీరం దాటిన అనంతరం వాయవ్య దిశగా పయనిస్తున్న ఈ వ్యవస్థ.. ప్రస్తుతం వాయుగుండంగా మారింది. రానున్న 12 గంటల్లో మరింత బలహీనపడి అల్పపీడనంగా మారే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది.

ఐదు రోజులుగా వర్షా లు

తీవ్ర వాయుగుండం ప్రభావంతో రాష్ట్రంలో ఐదు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిశాయి. విశాఖ సమీపంలో తీవ్ర వాయుగుండం తీరం దాటడంతో ప్రస్తుతం వర్షాల మిగతా 2లో..

సీఈసీ రాజీనామా చేయాలి

- కాంగ్రెస్ డిమాండ్.. దేశవ్యాప్తంగా నిరసనలు
- -ఎస్ఐఆర్‌పై ఈసీల అభ్యంతరాల నేపథ్యంలో ఆందోళనలు
- ఎన్నికల సంఘం కార్యాలయం వైపు దూసుకెళ్లిన కాంగ్రెస్ నేతలు
- ఢిల్లీలో కార్యకర్తలను అడ్డుకున్న పోలీసులు
- బారికేడ్లు తొలగించేందుకు యత్నించిన ఆందోళనకారులు
- ఇరువర్గాల మధ్య తోపులాట
- జ్ఞానేశ్ కుమార్ మాస్క్‌లతో యూత్ కాంగ్రెస్ నిరసన
- అసోంలో గౌరవ్ గొగోయ్ సహా పలువురి నిర్బంధం
- చండీగఢ్‌లో జలఫిరంగులతో నిరసనకారుల అదుపు
- పట్నా, కోల్‌కతా, జమ్మూలోనూ ఆందోళనలు
- ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు పోరాడతామన్న కాంగ్రెస్

న్యూఢిల్లీ, (డీడీ9వార్త):

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై ఎన్నికల సంఘంలో ఇద్దరు కమిషనర్లు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు వచ్చిన నివేదికల నేపథ్యంలో కాంగ్రెస్ దేశవ్యాప్తంగా నిరసనలకు దిగింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం పలు రాష్ట్రాల్లో ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు ఆందోళనలు చేపట్టారు.

ఢిల్లీలో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఎన్నికల సంఘం కార్యాలయం వైపు వెళ్లేందుకు ప్రయత్నించడంతో ఉద్రిక్తత నెలకొంది. బారికేడ్లను తొలగిస్తూ ముందుకు సాగేందుకు కొందరు ప్రయత్నించగా.. పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య తోపులాట చోటుచేసుకుంది. పలువురు కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

అంతకుముందు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రూపాన్ని పోలిన మాస్క్‌లు ధరించి నిరసన చేపట్టారు. ఎన్నికల సంఘం కార్యాలయం వైపు మార్చ్ నిర్వహించేందుకు వారు ప్రయత్నించారు. అస్సాంలో కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు గౌరవ్ గొగోయ్ సహా పలువురు నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చండీగఢ్‌లో నిరసనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు జలఫిరంగులను ప్రయోగించారు. పట్నా సహా పలు ప్రాంతాల్లోనూ కాంగ్రెస్ శ్రేణులు నిరసనలు నిర్వహించాయి. కోల్‌కతా, జమ్మూ తదితర ప్రాంతాల్లోనూ ఆందోళనలు జరిగినట్లు నివేదికలు వెల్లడించాయి.

ఈ నిరసనలకు కారణమైన ఎస్ఐఆర్ అంశంపై ఇటీవల ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ప్రచురించిన పరిశోధనాత్మక కథనం ఎన్నికల సంఘం అంతర్గత వ్యవహారాలపై చర్చకు దారితీసింది. ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి గత పది నెలల్లో కనీసం 14 సందర్భాల్లో ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాలు, జారీ చేసిన ఆదేశాలపై అధికారికంగా అభ్యంతరాలు నమోదు చేసినట్లు ఆ కథనం పేర్కొంది. కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ల పేర్ల తొలగింపు, ఓటరు జాబితా డేటాబేస్ నిర్వహణ, ఎస్ఐఆర్ ప్రక్రియలోని కొన్ని నిర్ణయాలపై ఈ అభ్యంతరాలు ఉన్నట్లు నివేదిక తెలిపింది. కొన్ని చర్యలను వారు అనధికారికమైనవిగా, చట్టవిరుద్ధమైనవిగా పేర్కొన్నట్లు వెల్లడించింది.

గోవాలో ఓటర్ల వివరాల సాఫ్ట్‌వేర్‌కు సంబంధించిన సమస్యపైనా ఇద్దరు కమిషనర్లు ప్రశ్నలు లేవనెత్తినట్లు ఆ నివేదిక పేర్కొంది. ఎన్నికల జాబితా నిర్వహణలో క్షేత్రస్థాయి అధికారుల అధికారాలు, కేంద్రస్థాయిలో డిజిటల్ వ్యవస్థ నియంత్రణపై కూడా వారు ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలిపింది.

అయితే ఎన్నికల సంఘంలో నిర్ణయాలు ఎలా తీసుకున్నారన్న దానిపై వచ్చిన రాజకీయ ఆరోపణలకు సంబంధించి వివిధ వాదనలు ఉన్నాయి. ఈసీలో భిన్నాభిప్రాయాలు ఉండటం రాజ్యాంగబద్ధ సంస్థల్లో చర్చలో భాగమేనని, నిర్ణయాలు చట్టప్రకారమే జరుగుతున్నాయని ఎన్నికల సంఘం వైపు నుంచి వివరణలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై రాజకీయంగా ఒత్తిడి పెంచే కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చింది. ప్రజాస్వామ్య వ్యవస్థ, ఓటర్ల హక్కుల పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని ఆ పార్టీ నేతలు పేర్కొన్నారు.

గుండారాజ్యం నుంచి గ్లోబల్ హబ్‌గా యూపీ

- మాఫియాను తుడిచేశాం..
- పెట్టుబడులకు అనుకూల వాతావరణం: అమిత్ షా
- మాఫియాను పూర్తిగా అణచివేశామని వ్యాఖ్య
- యోగీ పాలనలో శాంతిభద్రతల పునరుద్ధరణ
- పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడిందని వెల్లడి
- 2017కు ముందు పరిస్థితులను గుర్తుచేసిన అమిత్ షా
- లఖ్‌నవూకు బదులు ఢిల్లీకి తరలిన ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్
- నేడు యూపీలో మారిన పరిస్థితులని వ్యాఖ్య
- డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతో మార్పు వచ్చిందని వెల్లడి
- యూపీ 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం
- మోదీ విధానాలతో భారత్ తయారీ కేంద్రంగా ఎదుగుతోందని వ్యాఖ్య
- 'ఒకే జిల్లా.. ఒకే ఉత్పత్తి' వెబ్‌సైట్ ప్రారంభం

నోయిడా, (డీడీ9వార్త):


నోయిడాలో నిర్వహించిన 'యూపీ ఇంటర్నేషనల్ ట్రేడ్ షో 2026' ప్రారంభోత్సవంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తర్‌ప్రదేశ్‌లో గతంలో రాజ్యమేలిన మాఫియాను యోగీ ప్రభుత్వం పూర్తిగా తుడిచిపెట్టిందని అన్నారు. శాంతిభద్రతలను పునరుద్ధరించడం ద్వారా పరిశ్రమలు, పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణాన్ని ప్రభుత్వం కల్పించిందని చెప్పారు.

2017కు ముందు ఉత్తర్‌ప్రదేశ్‌లో మాఫియా పాలన సాగేదని అమిత్ షా పేర్కొన్నారు. యోగీ ఆదిత్యనాథ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రౌడీయిజం, మాఫియా మూలాలను తొలగించడంతో శాంతిభద్రతలు మెరుగుపడ్డాయని తెలిపారు. ఇదే కారణంగా రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు మార్గం సుగమమైందని చెప్పారు.

2013లో అప్పటి సమాజ్‌వాదీ పార్టీ ప్రభుత్వం పరిశ్రమలను ఆకర్షించేందుకు ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ నిర్వహించాలని ప్రయత్నించిందని అమిత్ షా తెలిపారు. అయితే లఖ్‌నవూలో శాంతిభద్రతల పరిస్థితి సరిగా లేకపోవడంతో ఆ కార్యక్రమాన్ని ఢిల్లీకి తరలించాల్సి వచ్చిందని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో పరిస్థితి పూర్తిగా మారిందని పేర్కొన్నారు.

కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రంలో యోగీ ఆదిత్యనాథ్ నాయకత్వంలోని డబుల్ ఇంజిన్ ప్రభుత్వం వల్లే ఈ మార్పు సాధ్యమైందని అమిత్ షా అన్నారు. శాంతి, భద్రత, స్థిరత్వం కారణంగా ఉత్తర్‌ప్రదేశ్ 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోందని తెలిపారు. మోదీ వరుసగా మూడుసార్లు ప్రజల నమ్మకాన్ని గెలుచుకుని రాజకీయ స్థిరత్వాన్ని అందించారని అమిత్ షా పేర్కొన్నారు. దీంతో విధాన నిర్ణయాలను వేగంగా అమలు చేయగలుగుతున్నామని చెప్పారు. కొత్త విధానాలతో భారత్‌ను ప్రపంచ తయారీ కేంద్రంగా మోదీ తీర్చిదిద్దుతున్నారని వ్యాఖ్యానించారు.

కార్యక్రమంలో భాగంగా 'ఒకే జిల్లా.. ఒకే ఉత్పత్తి' (ODOP) నూతన వెబ్‌సైట్‌ను అమిత్ షా ప్రారంభించారు. ఈ పథకం ద్వారా యూపీ యువత ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా సొంత ప్రాంతాల్లోనే ఉద్యోగాలు పొందుతున్నారని ఆయన తెలిపారు. అంతర్జాతీయ ట్రేడ్ షోతో స్థానిక తయారీదారులకు ప్రపంచస్థాయి గుర్తింపు లభిస్తుందని అన్నారు.



ముగిసిన మహా నిమజ్జనం

మొదటిపేజీ తరువాయి

నిమజ్జనం చేశారు. మధ్యాహ్నం 2.15 గంటలకు నిమజ్జన ప్రక్రియ పూర్తయింది.

ప్రత్యేక ఆకర్షణగా బడా గణపతి

ప్రతి ఏడాది ఖైరతాబాద్ బడా గణపతి నిమజ్జనం హైదరాబాద్ గణేశ్ ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. భారీ విగ్రహాన్ని దర్శించుకునేందుకు నగరంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. నిమజ్జనానికి ముందు ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించారు. అనంతరం భారీ ఊరేగింపుగా గణనాథుడిని నిమజ్జన వేదిక వద్దకు తీసుకొచ్చారు.

భారీ క్రేన్లతో నిమజ్జనం

భారీ పరిమాణంలో ఉన్న ఖైరతాబాద్ గణపతిని నిమజ్జనం చేసేందుకు అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎన్టీఆర్ మార్గ్‌లోని క్రేన్ నంబర్ 4 వద్ద భారీ క్రేన్లను వినియోగించారు. నిర్ణీత ప్రక్రియ ప్రకారం విగ్రహాన్ని క్రేన్ల సాయంతో హుస్సేన్‌సాగర్‌లోకి తరలించారు. మధ్యాహ్నం 2.15 గంటలకు నిమజ్జన ప్రక్రియ పూర్తయింది.

భక్తజన సందోహం

ఖైరతాబాద్ నుంచి ఎన్టీఆర్ మార్గ్ వరకు గణనాథుడి శోభాయాత్రను చూసేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. 'గణపతి బప్పా మోరియా' నినాదాలతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి. భక్తులు గణనాథుడికి చివరి వీడ్కోలు పలికారు. నిమజ్జన ఘట్టాన్ని ప్రత్యక్షంగా వీక్షించేందుకు పలువురు భక్తులు రహదారుల వెంట వేచి ఉన్నారు.

హైదరాబాద్ అంతా సందడే..

నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వినాయక విగ్రహాలు హుస్సేన్‌సాగర్ వైపు తరలివచ్చాయి. దీంతో ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్, ఖైరతాబాద్, లక్డీకాపూల్ తదితర ప్రాంతాలు భక్తులతో కిక్కిరిశాయి. డీజేలు, బ్యాండ్లు, భక్తి గీతాలతో నిమజ్జన శోభాయాత్రలు సాగాయి.

పోలీసుల భారీ బందోబస్తు

గణేశ్ నిమజ్జనోత్సవం సందర్భంగా హైదరాబాద్ పోలీసులు విస్తృత భద్రతా ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడంతో పాటు నిమజ్జన మార్గాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు పలు చర్యలు చేపట్టారు.

డ్రోన్ వీడియో వైరల్

ఖైరతాబాద్ బడా గణపతి నిమజ్జన ఘట్టాన్ని హైదరాబాద్ పోలీసులు డ్రోన్ కెమెరాతో చిత్రీకరించారు. పై నుంచి తీసిన ఆ దృశ్యాల్లో నిమజ్జన ప్రాంతం, భారీగా తరలివచ్చిన భక్తులు, రహదారులపై కనిపించిన గణేశ్ శోభాయాత్రలు ఆకట్టుకునేలా ఉన్నాయి. హైదరాబాద్ పోలీసులు సోషల్ మీడియాలో పంచుకున్న ఈ డ్రోన్ వీడియో ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది.


ఒక్కచోట బడా గణపతి..

మరోవైపు వేలాది విగ్రహాలు

ఖైరతాబాద్ బడా గణపతి నిమజ్జనంతో పాటు హైదరాబాద్ నగరవ్యాప్తంగా వేలాది వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలు కొనసాగాయి. ప్రధాన నిమజ్జన కేంద్రాల వద్ద అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేశారు.

భక్తుల వీడ్కోలు

వినాయక చవితి ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఖైరతాబాద్ బడా గణపతికి భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా పూర్తికావడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. హైదరాబాద్ గణేశ్ ఉత్సవాల్లో మరో వైభవోపేత అధ్యాయం ముగిసింది.



ఓట్ల తొలగింపుపై బీజేపీ కుట్ర..

మొదటిపేజీ తరువాయి

పలుమార్లు ఓటు వేసిన వారికి కూడా నోటీసులు ఇస్తూ ఇబ్బంది పెడుతున్నారని మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండేలా చూడాలని అన్నారు.

నిజామాబాద్‌లో గణేశ్ నిమజ్జనం అతిపెద్ద పండుగల్లో ఒకటని మహేశ్ కుమార్ చెప్పారు. గణనాథుడిని సాగనంపుతూ రాష్ట్రం వ్యవసాయం, ఆరోగ్యం, విద్య సహా అన్ని రంగాల్లో ముందుకు సాగాలని కోరుకున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు పూర్తిగా అందాలని ఆకాంక్షించారు. మరోసారి ప్రజల ఆశీర్వాదం కాంగ్రెస్‌కు ఉండాలని కోరుకున్నామని చెప్పారు.



అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- రూ.70 లక్షల విలువైన చెక్కుల పంపిణీ
- కళ్యాణ లక్ష్మి.. సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత
- అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు
- రెండో విడతలో మరింత మందికి ఇళ్లు
- సన్నబియ్యం.. ఉచిత బస్సు ప్రయాణం
- దసరాకు ఇందిరమ్మ చీరల పంపిణీ
- ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం
- అభివృద్ధి.. సంక్షేమంపై ప్రత్యేక దృష్టి
- పెగడపల్లిలో లబ్ధిదారులకు మంత్రి భరోసా

హైదరాబాద్, (డీడీ9వార్త):

ధర్మపురి నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. పెగడపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, సీఎం సహాయనిధి చెక్కులను మంత్రి అందజేశారు. రూ.39 లక్షల విలువైన కళ్యాణ లక్ష్మి, రూ.31 లక్షల విలువైన సీఎం సహాయనిధి చెక్కులు మంజూరు కాగా, అధికారులతో కలిసి వాటిని లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని తెలిపారు. రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం అందించడంతో పాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రెండో విడతలో మరింత మంది అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. దసరా నాటికి మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తామని పేర్కొన్నారు.

చెరువుల అభివృద్ధితో సాగునీరు

పెగడపల్లి మండలంలో సాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా గొల్లపల్లి మండలంలోని రంగధాముని పల్లి, దికొండ చెరువులను అభివృద్ధి చేసి పెగడపల్లి మండలంలోని వ్యవసాయ భూములకు సాగునీరు అందించేలా చర్యలు చేపడతామని చెప్పారు. మండలంలో మౌలిక వసతుల కల్పనకు అవసరమైన నిధులు మంజూరు చేస్తామని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ద్వారా మండలంలోని అన్ని తండాలకు రోడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేశామని మంత్రి వెల్లడించారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించి ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ సయ్యద్ నిజాముద్దీన్, ఎంపీడీవో ప్రేమ్ సాగర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడారి తిరుపతి, సర్పంచులు ఓరుగలి అరుణ శ్రీనివాస్, అయితరవేణి లక్ష్మణ్, మోకిసపల్లి గోపాల్, రమేష్ నాయక్, కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చెట్ల కిషన్, చాట్ల విజయ్ భాస్కర్, లింగంపల్లి మహేష్, బాలుసాని శ్రీనివాస్, మన్నె గంగరాజం, నాయకులు సంధి మల్లారెడ్డి, పూసల తిరుపతి, బండారి శ్రీనివాస్, రాం రెడ్డి, సుంకరి రవి, తడగొండ రాజు, దికొండ మహేందర్, రాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో పోటీ చేయొద్దు


మొదటిపేజీ తరువాయి

దీప్కే వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపిస్తున్నప్పటికీ ప్రతిపక్షాలు పోటీ చేయడం వల్ల ఎన్నికలు స్వేచ్ఛగా, పారదర్శకంగా జరుగుతున్నాయనే భావన ప్రజల్లో కలుగుతోందని అన్నారు.

ఓట్లు దొంగిలిస్తున్నారని, నేతలను ప్రలోభపెడుతున్నారని, రాజకీయ పార్టీలను చీల్చుతున్నారని ఆరోపిస్తున్నప్పుడు.. తమ రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి ఇంకా ఎందుకు ప్రయత్నిస్తున్నారని దీప్కే ప్రశ్నించారు. ఎన్నికల ప్రక్రియ మోసపూరితంగా ఉందని భావిస్తే.. అలాంటి ఎన్నికల్లో పాల్గొనడం ఆపాలని సూచించారు.

రాజకీయ మనుగడ కంటే దేశ ప్రజాస్వామ్య ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రతిపక్ష పార్టీలకు పిలుపునిచ్చారు. ఎన్నికలపై తమకు ఉన్న అభ్యంతరాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు ఎన్నికల ప్రక్రియపై నమ్మకం లేదని చెబుతున్న పార్టీలు తమ వైఖరిపై పునరాలోచించాలని సూచించారు.

ఎస్ఐఆర్ అంశంపై ఎన్నికల సంఘంలో విభేదాలు ఉన్నట్లు వచ్చిన వార్తల నేపథ్యంలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని దీప్కే డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రక్రియలో అవకతవకలకు బాధ్యత వహిస్తూ 24 గంటల్లో పదవి నుంచి తప్పుకోవాలని కోరారు.



తన డిమాండ్‌పై స్పందన లేకపోతే అక్టోబర్ 2 నుంచి ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద 'జంతర్ మంతర్ 2.0' పేరుతో మరోసారి నిరసన కార్యక్రమం చేపడతామని దీప్కే ప్రకటించారు. ఎన్నికల సంఘం వ్యవహారశైలిపై విపక్షాలు విమర్శలు చేస్తున్న సమయంలో ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

తీవ్ర వాయుగుండం బలహీనం

మొదటిపేజీ తరువాయి

తీవ్రత క్రమంగా తగ్గుముఖం పట్టింది.

ఒడిశా, ఛత్తీస్‌గఢ్ వైపు

తీరం దాటిన తర్వాత తీవ్ర వాయుగుండం దిశ మార్చుకుని వాయవ్య దిశగా కదులుతోంది. దక్షిణ ఒడిశా, ఛత్తీస్‌గఢ్ ప్రాంతాలకు చేరుకునే సమయానికి ఇది వాయుగుండంగా మారినట్లు వాతావరణశాఖ తెలిపింది. రానున్న 12 గంటల్లో మరింత బలహీనపడి అల్పపీడనంగా మారే అవకాశం ఉందని పేర్కొంది.

మరో రెండు రోజులు వర్షా లు

తీవ్ర వాయుగుండం బలహీనపడుతున్నప్పటికీ కోస్తాంధ్ర ప్రాంతాలకు వర్షాల ముప్పు పూర్తిగా తొలగిపోలేదు. మరో రెండు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ వెల్లడించింది.

అప్రమత్తంగా ఉండాలని సూచన

వర్షాల నేపథ్యంలో ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ సూచించింది. స్థానిక పరిస్థితులను గమనిస్తూ అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పేర్కొంది.

మాజీ సీఎం కేసీఆర్‌కు నోటీసులు ఇస్తారా?

మొదటిపేజీ తరువాయి



సంబంధించిన భూముల పై ఈ కమిటీ విచారణ జరపనుంది. ప్రభుత్వ, అసైన్డ్, భూదాన్ భూముల తో పాటు ధరణి మాడ్యూల్ దుర్వినియోగం, మల్లన్న సాగర్, మిడ్ మానేరు ప్రాజెక్టుల భూసేకరణలో జరిగిన అవకతవకలపై దర్యాప్తు చేయాలని కమిటీకి నిర్దేశించింది ప్రభుత్వం. నిర్దేశించిన జిల్లాల్లో జరిగిన ఈ భూ అక్రమాలకు బాధ్యులను గుర్తించి, చర్యలు సిఫార్సు చేస్తూ ప్రభుత్వానికి కమిటీ నివేదికను సమర్పించాల్సి ఉంది. ఐతే కమిటీ.. తన పనిని ఎక్కడి నుంచి మొదలు పెట్టబోతోందన్నది ఆసక్తికరంగా మారింది. ఇదే క్రమంలో అందరి ఫోకస్.. మాజీ సీఎం కేసీఆర్ వైపు మళ్ళింది. ఆయనకు నోటీసులు ఇస్తారా..? లేదా అన్న డిస్కషన్స్ నడుస్తున్నాయి. ఎర్రవల్లిలో ఇప్పటికే రెవెన్యూ అధికారులు సర్వే చేస్తున్నారు. కేసీఆర్ ఫామ్‌హౌస్ చుట్టూ ఉన్న భూముల సర్వే పూర్తయ్యాక.. డైరెక్ట్‌గా ఫామ్‌హౌస్ ఎపిసోడ్‌కి వెళ్ళవచ్చన్న అంచనాలున్నాయి. దానికి సంబంధించి త్వరలోనే కేసీఆర్‌కి కూడా నోటీసులు ఇచ్చే అవకాశం ఉందని చెప్పుకుంటున్నారు.

భూములకు సంబంధించిన వివరాలు ఇవ్వాలని మొదట కోరవచ్చని అంటున్నారు. కేసీఆర్‌తో పాటు చుట్టు పక్కల ఉన్న భూముల యజమానులకు నోటీసులు ఇవ్వడం, వారి రికార్డులు అడగడంతో పాటు.. వాటి ప్రకారం సర్వే నిర్వహించే అవకాశం ఉందని అంటున్నారు. రికార్డుల ప్రకారం భూముల సరిహద్దులు గుర్తించడం, ఓవర్ ల్యాపింగ్ భూమి లెక్క తేల్చే ఛాన్స్ ఎక్కువగా ఉన్నట్టు సమాచారం. అలాగే.. సీలింగ్ యాక్ట్ అమలు మీద కూడా ఫోకస్ చేసే అవకాశం ఉందని అంటున్నారు. నోటీసులు ఇచ్చి.. వివరాలు సేకరించి.. భూముల లెక్క తేల్చి చర్యలు తీసుకోవాలన్న ఆలోచనతోనే ప్రభుత్వం కమిటీ వేసిందన్న ప్రచారం జరుగుతోంది. కమిటీ పని కూడా అదే యాంగిల్‌లో ఉండవచ్చన్నది ఓ అంచనా. సీఎం రేవంత్ రెడ్డి సభలో ప్రస్తావించిన పేర్లతో పాటు.. రెవెన్యూ మంత్రి పొంగులేటి విప్పిన ధరణి చిట్టా ప్రకారం.. చర్యలు తీసుకునే పనిలో అధికార యంత్రాంగం ఉన్నట్టు తెలుస్తోంది. కమిటీకి తోడుగా.. ఎంపిక చేసిన భూములు ఉన్న జిల్లాల కలెక్టర్లు కూడా సభ్యులుగా ఉంటారు. ఇలా రెవెన్యూ యంత్రాంగం అంతా.. ప్రభుత్వ భూముల లెక్కలు తేల్చడం.. ధరణి మాడ్యూల్‌లో లోపాలు గుర్తించడం.. బాధ్యులకు నోటీసులు ఇచ్చుకుంటూ చర్యలకు దిగడం లాంటి పనుల్ని ఒక పద్ధతి ప్రకారం చేస్తుందని చెబుతున్నారు. లీగల్‌గా ఎక్కడా లోపాలు లేకుండా.. నిబంధనల మేరకు వ్యవహారం చక్కబెట్టాలన్నది ప్రభుత్వ ఆలోచనగా చెబుతున్నారు. కమిటీ వేయడమంటే.. పని మొదలుపెట్టడమేనన్న ఇండికేషన్ ఇస్తోంది సర్కార్.

13 కోట్ల ఓట్ల తొలగింపు వెనుక బీజేపీ కుట్ర..

మొదటిపేజీ తరువాయి

జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలనే డిమాండ్ బలంగా వినిపిస్తోందని, బీజేపీ తన రాజకీయ ప్రయోజనాల కోసమే ఆయనను కుట్రపూరితంగా ఆ పదవీలో కూర్చోబెట్టిందని ఆరోపించారు. గతంలో కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్‌ను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (CJI) సభ్యుడిగా ఉన్న కమిటీ ఎంపిక చేసే సాంప్రదాయం ఉండేదని ఎంపీ చామల గుర్తు చేశారు. అయితే, ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇద్దరూ కావాలనే సీజేఐని ఆ ఎంపిక ప్రక్రియ నుంచి తప్పించి, తమకు అనుకూలమైన వ్యక్తిని సీఈసీగా నియమించుకున్నారని విమర్శించారు. సెలెక్షన్ ప్రాసెస్ నుంచే ఎన్నికల కమిషనన్ను బీజేపీ తమ ఆధీనంలో పెట్టుకుందని మండిపడ్డారు.

13 కోట్ల ఓట్ల తొలగింపు..

రాజ్యాంగం పౌరులకు కల్పించిన ఓటు హక్కును తొలగించే కుట్ర సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఆధ్వర్యంలో జరుగుతోందని ఎంపీ ఆరోపించారు. ఫామ్ 6 ద్వారా దేశవ్యాప్తంగా ఏకంగా 13 కోట్ల ఓట్లను అక్రమంగా తొలగించారని, తొలగించిన వారికి మళ్లీ ఓటు హక్కు పొందే అవకాశం కూడా ఇవ్వడంలేదని తెలిపారు. హర్యానా ఎన్నికల వివాదంలో రాహుల్ గాంధీ సీసీటీవీ ఫుటేజ్ అడిగినా ఇవ్వలేదని, నిబంధనల ప్రకారం 45 రోజుల పాటు ఉంచాల్సిన ఫుటేజ్‌ను ఎందుకు దాచారని ప్రశ్నించారు. అలాగే కర్ణాటకలోని మహదేవపుర నియోజకవర్గంలో లక్షకు పైగా బల్క్ ఓట్లను నమోదు చేసి, ఫొటోగ్రాఫ్‌లను మార్చేశారని ఆధారాలతో సహా విమర్శించారు.

సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలి..

దేశంలో ఎప్పటికీ తమదే అధికారంగా ఉండాలని గుజరాత్ మోడల్ తరహాలో మోడీ అమిత్ షా భ్రమపడుతున్నారని, దీనికోసం సెక్యులర్ దేశాన్ని భ్రష్టు పట్టించారని ఎంపీ చామల ధ్వజమెత్తారు. ప్రస్తుతం జరుగుతున్న ఓట్ల తొలగింపు ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని, ఇటీవల జరిగిన ఎన్నికలపై సమగ్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలంటే పార్లమెంట్లో అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టాలని, సుప్రీంకోర్టు స్వయంగా జోక్యం చేసుకుని రాజ్యాంగాన్ని పరిరక్షించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

- మహిళల ఆర్థిక స్వావలంబనే ధ్యేయం
- 15 లక్షల కొత్త రేషన్ కార్డులు మంజూరు
- స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం
- రేషన్ కార్డు.. బియ్యానికే కాదు
- ఆరోగ్యశ్రీ.. ఆదాయ ధ్రువీకరణకు కీలకం
- మహిళల పేరిటే రేషన్ కార్డులు
- ఇందిరమ్మ ఇళ్లలోనూ మహిళలకే ప్రాధాన్యం
- మహిళలకు గౌరవం.. స్వేచ్ఛ.. ఆర్థిక స్వావలంబన
- సీఎం ఆలోచన మేరకు సంక్షేమ పథకాలు
- పెద్దాపూర్‌లో స్మార్ట్ కార్డుల పంపిణీ
- సంక్షేమ పథకాలే కాదు.. మహిళా సాధికారతే లక్ష్యం

హైదరాబాద్, (డీడీ9వార్త):

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు మహిళల ఆర్థిక స్వావలంబనే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. శుక్రవారం భూపాలపల్లి మండలం పెద్దాపూర్ రైతు వేదికలో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు సుమారు 15 లక్షల కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు. రేషన్ కార్డు కేవలం బియ్యం పొందేందుకు మాత్రమే కాకుండా ఆరోగ్యశ్రీ సేవలు, ఆదాయ ధ్రువీకరణ తదితర అవసరాలకు కీలకమైన అధికారిక పత్రంగా ఉపయోగపడుతుందని తెలిపారు. మహిళలకు గౌరవం, స్వేచ్ఛతో పాటు ఆర్థిక స్వావలంబన కల్పించాలనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచన మేరకు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులను మహిళల పేరిటే మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

ర్హులైన ప్రతి ఒక్కరికీ సామాజిక భద్రతా పింఛన్లు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని, రానున్న 10 నుంచి 15 రోజుల్లో కొత్త పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు వెల్లడించారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు స్వయం ఉపాధి పొందేందుకు, వ్యాపారాలు ప్రారంభించేందుకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంఘాల ద్వారా రూ.లక్ష వరకు రుణం అందించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. విబిజి రాంజీ పథకం కింద గ్రామాల్లో సుమారు 370 రకాల పనులు చేపట్టేందుకు అవకాశం ఉందని మంత్రి తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీకి సగటున రూ.50 లక్షల వరకు నిధులు వచ్చే అవకాశం ఉన్నందున మేకల షెడ్లు, కోళ్ల ఫారాలు, ఫామ్ పాండ్లు, డ్రైనేజీలు, కాలువలు తదితర పనులను చేపట్టి గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడంతో పాటు వీవో భవనాలు, గ్రామపంచాయతీ భవనాల నిర్మాణాలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో గుడిసెలు, తాత్కాలిక నివాసాల్లో ఉన్న పేదలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు. లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకోవాలనుకునే సొంత స్థలంలో నిలబడి ఫొటోలు ఇవ్వాలని సూచించారు. దీనివల్ల క్షేత్రస్థాయి పరిశీలన సులభతరం అవుతుందని పేర్కొన్నారు. జిల్లాలో అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా, సురక్షితంగా నిత్యావసర సరుకులు అందించేందుకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఆగస్టు 15 నుంచి జిల్లా వ్యాప్తంగా పంపిణీ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. జిల్లా వ్యాప్తంగా 1,39,530 స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా 3,95,962 మంది లబ్ధి పొందుతున్నట్లు తెలిపారు. భూపాలపల్లి మండల పరిధిలోని పెద్దాపూర్, బావుసింగ్‌పల్లి, మూలపల్లి, లంబాడితండ, సుబ్బక్కపల్లి గ్రామాల్లో మొత్తం 1,993 స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. నకిలీ, డూప్లికేట్ కార్డులకు తావులేకుండా హోలోగ్రామ్, ఇష్యూయింగ్ అథారిటీ ముద్ర, హిడెన్ ఇమేజ్ తదితర తొమ్మిది రకాల భద్రతా ఫీచర్లను ప్రభుత్వం కార్డుల్లో పొందుపరిచినట్లు కలెక్టర్ తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డులను టిరేషన్ మొబైల్ యాప్‌తో అనుసంధానం చేసినట్లు స్పష్టంచేశారు. దీని ద్వారా ప్రజలు తమ రేషన్ కార్డు వివరాలను డిజిటల్‌గా వినియోగించుకోవచ్చన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల విధానంతో రేషన్ పంపిణీలో లీకేజీలను అరికట్టి, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి రావాల్సిన కోటా సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, తహసీల్దార్ లక్ష్మి రాజయ్య, ఎంపిడిఓ తరుణ్ ప్రసాద్, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రామగుండం కార్పొరేషన్ లో పైలట్ ఏజెన్సీలను రద్దు చేయాలి

- రిక్షా ర్యాగ్ పిక్కర్లను ఔట్ సోర్సింగ్ వర్కర్లుగా గుర్తించాలి : ఏఐటీయూసీ డిమాండ్

పెద్దపల్లి బ్యూరో, సెప్టెంబరు 25 (డీడీ9 వార్త):

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గత 26 సంవత్సరాలుగా కేవలం రూ.4,000 మ్యాచింగ్ గ్రాంట్ తో రిక్షా ర్యాగ్ పిక్కర్లుగా పనిచేస్తున్న కార్మికులను ఔట్ సోర్సింగ్ వర్కర్లుగా గుర్తించాలని, వారికి కనీస వేతనాలు అమలు చేయాలని ఏఐటీయూసీ రామగుండం నగర కార్యదర్శి ఎం.ఏ. గౌస్ డిమాండ్ చేశారు.


శుక్రవారం గోదావరిఖనిలోని భాస్కర్ రావు భవన్ లో జరిగిన రిక్షా ర్యాగ్ పిక్కర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

రిక్షా ర్యాగ్ పిక్కర్లు అతి తక్కువ వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారని, ఈ వేతనాలు వారి కుటుంబ పోషణకు సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత 26 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న వీరిని నగర పాలక సంస్థ పైలట్ ఏజెన్సీ పేరుతో తొలగించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అణగారిన వర్గాలకు న్యాయం చేయాల్సిన నగర పాలక సంస్థ కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడడం సరైంది కాదని, పైలట్ ఏజెన్సీల వల్ల వారి ఉపాధి భద్రతకు తీవ్ర నష్టం జరుగుతుందని పేర్కొన్నారు.

ఔట్ సోర్సింగ్ వర్కర్లుగా గుర్తించకపోవడం వల్ల వారు చట్టపరమైన హక్కులను కోల్పోతున్నారని, కనీస వేతనాలు అమలు కావడం లేదని, పి.ఎఫ్, ఈ.ఎస్.ఐ సౌకర్యాలు లేవని, దసరా పండుగ అడ్వాన్స్ లేదని, లీవు లు, సిక్ లు లేవని, యూనిఫాం, బెల్లం, సబ్బులు వంటి కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదని విమర్శించారు. కనీస సౌకర్యాలు కల్పించకుండా నగర పాలక సంస్థ వారితో వెట్టిచాకిరీ చేయించుకుంటూ శ్రమ దోపిడీకి గురిచేస్తోందని ఆరోపించారు.

నగర పాలక సంస్థ కమిషనర్ కు, గౌరవ మేయర్ కు ఎన్నోసార్లు వినతిపత్రాలు ఇచ్చినా స్పందించకుండా, సరైన పరిష్కారం చూపకుండా రిక్షా ర్యాగ్ పిక్కర్ కార్మికులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. శుక్రవారం జరగనున్న కౌన్సిల్ సమావేశంలో కమిషనర్, మేయర్, కార్పొరేటర్లు స్పందించి రిక్షా ర్యాగ్ పిక్కర్లను ఔట్ సోర్సింగ్ వర్కర్లుగా గుర్తిస్తూ తీర్మానం చేసి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో రిక్షా ర్యాగ్ పిక్కర్ కార్మికులు పాల్గొన్నారు.



బాలాపూర్ లడ్డూ రూ.39 లక్షలు

- సామ ప్రణీత్‌రెడ్డికి సొంతం
- రికార్డు ధర పలికిన గణేశుడి లడ్డూ
- వనస్థలిపురం సాహెబ్‌నగర్‌కు చెందిన ప్రణీత్‌రెడ్డి సొంతం
- వేలంలో 8 మంది పేర్ల నమోదు
- రూ.35 లక్షల నుంచి పెరిగిన ధర
- గతేడాది రూ.35 లక్షలు పలికిన లడ్డూ
- 21 కిలోల లడ్డూకు భారీ డిమాండ్
- బాలాపూర్ లడ్డూకు ప్రత్యేక గుర్తింపు
- లడ్డూ దక్కితే శుభం, ఐశ్వర్యం కలుగుతాయని భక్తుల నమ్మకం
- ఏటా వేలంలో పెరుగుతున్న లడ్డూ ధర
- వినాయక ఉత్సవాల్లో బాలాపూర్‌కు ప్రత్యేక స్థానం



హైదరాబాద్, (డీడీ9వార్త):

నగరంలోని బాలాపూర్ గణేశుడి లడ్డూ వేలం పూర్తయింది. ఈసారి లడ్డూ రికార్డు ధర పలికింది. వనస్థలిపురం సాహెబ్‌నగర్‌కు చెందిన సామ ప్రణీత్‌రెడ్డి రూ.39 లక్షలకు లడ్డూను దక్కించుకున్నారు. వేలంలో పాల్గొనేందుకు 8 మంది తమ పేర్లను నమోదు చేసుకోగా.. చివరికి ప్రణీత్‌రెడ్డి లడ్డూను సొంతం చేసుకున్నారు.

గతేడాది బాలాపూర్ గణేశుడి లడ్డూ రూ.35 లక్షలు పలికింది. ఈసారి గతేడాది ధరను అధిగమించి రూ.39 లక్షలకు చేరింది. దీంతో బాలాపూర్ లడ్డూ వేలం మరోసారి వార్తల్లో నిలిచింది.వినాయక ఉత్సవాల్లో బాలాపూర్‌కు ప్రత్యేక స్థానం ఉంది. నవరాత్రులు పూజలందుకునే గణేశుడి చేతిలోని 21 కిలోల లడ్డూ ప్రసాదానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ లడ్డూను దక్కించుకుంటే శుభం, ఐశ్వర్యం, సుఖసంతోషాలు కలుగుతాయని భక్తులు విశ్వసిస్తారు.ఈ నమ్మకంతో ప్రతి ఏటా లడ్డూ వేలంలో పాల్గొనేందుకు పలువురు పోటీ పడుతుంటారు. వేలంలో లడ్డూను దక్కించుకున్నవారు దానిని ప్రసాదంగా పంచుతుంటారు. బాలాపూర్ లడ్డూ వేలం ఏటా ఆసక్తికరంగా మారుతుండటంతో దీనిపై నగరవాసుల్లో ప్రత్యేక ఆసక్తి నెలకొంటుంది.

రేవంత్‌కు కేసీఆర్‌పై కోపం ఉంటే ఆయనపై తీర్చుకోండి

- రైతులపై కాదు.. కళ్లముందున్న గోదావరి నీటిని ఎత్తిపోయాలి
- ఎల్‌నినో పరిస్థితిపై ముందస్తు చర్యలు తీసుకోవాలి
- ఉత్తర తెలంగాణను ఎండబెట్టకండి.. హైదరాబాద్‌కు తాగునీటి కష్టాలు తెచ్చొద్దు: కట్కూరి సందీప్

పెద్దపల్లి బ్యూరో, సెప్టెంబరు 25 (డీడీ9 వార్త):

కేసీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వానికి కోపం ఉంటే ఆయనపై రాజకీయంగా తీర్చుకోవాలని, ఆ కోపాన్ని రైతులపై చూపించవద్దని పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కట్కూరి సందీప్ అన్నారు. ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో ఎదురయ్యే నీటి కొరతను ముందుగానే గుర్తించి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఖైరతాబాద్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ భవన్‌లో రిటైర్డ్ ఇంజినీర్లు, ఇతర ఇంజినీర్లతో ఎల్‌నినో పరిస్థితులు, సాగునీటి అవసరాలపై సుదీర్ఘంగా చర్చించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

రైతులు గొడవ చేస్తే తప్ప నీళ్లు వదలాలనే సోయి ప్రభుత్వానికి లేదా?" అని ప్రశ్నించారు. ఎల్‌నినో పరిస్థితులపై ముందస్తుగా హెచ్చరించినా ప్రభుత్వం స్పందించలేదని, ఇప్పుడు కేంద్రం ప్యాకేజీ ఇవ్వాలని కోరడం సరైన విధానం కాదని విమర్శించారు.

గోదావరిలో నీరు అందుబాటులో ఉన్న సమయంలో సాగునీటి అవసరాలకు వినియోగించుకోవాలని సందీప్ అన్నారు. మేడిగడ్డ వద్ద నీటి లభ్యతను పరిశీలించి, సాధ్యమైన మేరకు నీటిని ఎత్తిపోసి రైతులకు అందించాల్సిన అవసరం ఉందన్నారు.

ఎత్తిపోతలపై ఎన్‌డీఎస్‌ఏ నివేదిక కావాలని కోరారని, నివేదిక వచ్చిన తర్వాత కూడా ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోవడం లేదని ఆయన ఆరోపించారు. "కళ్లముందే నీళ్లు ఉన్నా రైతులకు అందించకపోతే వారి గోసను ఎవరు పట్టించుకుంటారు?" అని ప్రశ్నించారు.

మేడిగడ్డ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణం దృష్టి సారించకపోతే పరిస్థితులు మరింత క్లిష్టంగా మారే అవకాశం ఉందని అన్నారు.

కృష్ణా నది జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలను కాపాడాలని సందీప్ డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్ ప్రాంతంలోని సాగునీటి ప్రాజెక్టులకు అవసరమైన నీటిని విడుదల చేసి ప్రస్తుత వానాకాలం పంటలను కాపాడాలని కోరారు.

ఇటీవల తెలంగాణ ప్రభుత్వం కృష్ణా జలాల కోసం కర్ణాటకను కోరగా, జూరాల ప్రాజెక్టు ద్వారా రైతులకు నీటిని విడుదల చేసినట్లు వార్తలు వచ్చాయి. నాలుగు ప్రాజెక్టుల పరిధిలోని సుమారు 5.5 లక్షల ఎకరాల పంటలను కాపాడేందుకు నీటి విడుదల కోరినట్లు నివేదికలు పేర్కొన్నాయి.

ఎల్‌నినో ప్రభావంతో రైతులకు మళ్లీ పాత కరెంటు కోతలు, కాలిపోయిన మోటార్ల రోజులు గుర్తుకు వస్తున్నాయని సందీప్ అన్నారు. సెప్టెంబర్‌లోనే పంటలు ఎండిపోతున్నాయంటూ వార్తలు వస్తున్నాయని, రైతులు ధర్నాలు, ముట్టడి కార్యక్రమాలు చేపట్టే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. కరీంనగర్ ప్రాంతంలో కూడా ఎల్‌నినో ప్రభావంపై రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నట్లు వార్తా కథనాలు వెలువడ్డాయి.

రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని, రైతుల పంటలకు అవసరమైన నీరు, విద్యుత్ అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

రిటైర్డ్ ఇంజినీర్లు, నిపుణులు అందిస్తున్న సాంకేతిక సూచనలు, సలహాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని సందీప్ కోరారు. ఉత్తర తెలంగాణను ఎండబెట్టకుండా, హైదరాబాద్‌కు భవిష్యత్తులో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ఇప్పటి నుంచే ప్రణాళిక రూపొందించాలన్నారు.



కృష్ణా జలాల వినియోగంపై ప్రస్తుతం రాష్ట్రంలో రాజకీయ భిన్నాభిప్రాయాలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వం మాత్రం పాలమూరురంగారెడ్డి, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్ తదితర ప్రాజెక్టులను సమీక్షించి నీటి భద్రతకు చర్యలు తీసుకుంటున్నట్లు చెబుతోంది.

ఎంతసేపు దాచుకోవడం.. దోచుకోవడం తప్ప ప్రజల గురించి ముందస్తుగా ఆలోచించే సోయి లేదా? రైతులకు నీళ్లు కావాలని అడిగితే ఎదురుదాడి చేయడం సరికాదు. ఇకనైనా మేలుకొని గోదావరి నీటిని వినియోగించాలి.. కృష్ణా నుంచి అవసరమైన నీటిని విడుదల చేయాలి" అని కట్కూరి సందీప్ డిమాండ్ చేశారు.

ఇది కాంట్రాక్టర్ల జేబులు నింపే ఎజెండా!

- 41వ డివిజన్‌లో సీసీ రోడ్లు, మహిళా భవన్ నిర్మించాలి
- వన మహోత్సవానికి రూ.64 కోట్లా? రూ.64 లక్షల కేటాయింపుపై అభ్యంతరం
- ప్రజా అవసరాలకే నిధులు ఖర్చు చేయాలి: సీపీఐ ఫ్లోర్ లీడర్ మార్కపురి సూర్య

పెద్దపల్లి బ్యూరో, సెప్టెంబరు 25 (డీడీ9 వార్త):

రామగుండం నగర పాలక సంస్థ రెండో సాధారణ సమావేశంలో ప్రజా సమస్యలు, అభివృద్ధి పనులకు సంబంధించిన పలు అంశాలను 41వ డివిజన్ కార్పొరేటర్, సీపీఐ ఫ్లోర్ లీడర్ మార్కపురి సూర్య ప్రస్తావించారు. ప్రజలకు ఉపయోగపడే పనులకు ప్రాధాన్యం ఇవ్వకుండా కాంట్రాక్టర్లకు ప్రయోజనం చేకూర్చే విధంగా ఎజెండా రూపొందించారని ఆయన ఆరోపించారు.

41వ డివిజన్‌లో దెబ్బతిన్న సీసీ రోడ్లను పునర్నిర్మించాలని, ప్రధాన నాలాను సర్వే చేయించి దెబ్బతిన్న ప్రాంతాల్లో ప్యాచ్‌వర్క్ చేపట్టాలని కోరారు. నాలా దెబ్బతినడంతో దుర్వాసన, ఇతర సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. డివిజన్‌లో సుమారు 10 గుంటల ఖాళీ స్థలం ఉన్నందున అక్కడ మహిళా భవన్ నిర్మించాలని డిమాండ్ చేశారు.

వన మహోత్సవ నిధులపై అభ్యంతరం

వన మహోత్సవం పేరుతో రూ.64 లక్షలు కేటాయించడాన్ని తాను వ్యతిరేకిస్తున్నట్లు సూర్య తెలిపారు. గతంలో పట్టణ ప్రణాళిక నిధుల నుంచి రూ.35 లక్షలు కేటాయించి మొక్కలు నాటినా ప్రస్తుతం చాలా చెట్లు ఎండిపోయాయని పేర్కొన్నారు. గత నిధుల వినియోగంపై విజిలెన్స్ విచారణ జరిపిన అనంతరం మాత్రమే తాజా ప్రతిపాదనను ముందుకు తీసుకురావాలని డిమాండ్ చేశారు.

సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా లైట్ల ఏర్పాటుకు రూ.22 లక్షలు కేటాయించడం సమంజసం కాదని, అదే మొత్తంతో శాశ్వతంగా ఉపయోగపడే కొత్త లైట్లను ఏర్పాటు చేసే అంశంపై దృష్టి పెట్టాలని సూచించారు.

పవర్ ట్రేడింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాతో చేసుకునే ఒప్పందం వల్ల కార్పొరేషన్‌పై సుమారు రూ.4.5 కోట్ల భారం పడే అవకాశం ఉందని సూర్య పేర్కొన్నారు. ఆ నిధులను కార్పొరేషన్ విద్యుత్ విభాగాన్ని బలోపేతం చేసేందుకు వినియోగిస్తే ప్రయోజనం ఉంటుందని సూచించారు.

అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ప్రాజెక్టులకు అవసరమైన డీపీఆర్‌లను కార్పొరేషన్ ఇంజినీరింగ్ విభాగంతోనే తయారు చేయిస్తే కన్సల్టెన్సీ ఖర్చులను తగ్గించుకోవచ్చన్నారు.

ఇంకుడు గుంతలపై అధికారులకు చురక

ఇంకుడు గుంతల కోసం రూ.60 లక్షలు కేటాయిస్తున్న అధికారులు ముందుగా కార్పొరేషన్ కార్యాలయం వెనుక భాగంలో వృథాగా పోతున్న నీటిని పరిశీలించాలని సూచించారు. ఇతరులకు సూచనలు ఇచ్చే ముందు అధికారులు, పాలకులు వాటిని ఆచరణలో పెట్టాలని హితవు పలికారు.

టేబుల్ ఎజెండాలో పొందుపరిచిన పలు అంశాలను తాను పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు సూర్య తెలిపారు. పాత అంశాలను టేబుల్ ఎజెండాలో చేర్చడం సమంజసం కాదన్నారు. కార్పొరేటర్లకు రూ.30 లక్షలతో మొబైల్ ఫోన్లు కొనుగోలు చేయడాన్ని తాను వ్యతిరేకిస్తున్నానని, ఆ నిధులను పేదల అంత్యక్రియలకు వినియోగిస్తే ప్రజలకు ఉపయోగపడుతుందని సూచించారు.

గత సమావేశాల మినిట్స్‌లో సభ్యులు లేవనెత్తిన అంశాలు, వాటిపై అధికారులు తీసుకున్న చర్యలు, పూర్తయినవి, పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను కౌన్సిల్‌లో వెల్లడించాలని డిమాండ్ చేశారు. అధికారుల జీతాలను నిలిపివేయడం సరికాదని, ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేయవద్దని కమిషనర్‌కు సూచించారు.



వాహనాలను వినియోగంలోకి తేవాలి

కార్పొరేషన్ కార్యాలయం వెనుక ఎండకు, వానకు పాడవుతున్న వాహనాలను పరిశీలించి మరమ్మతులకు అవసరమైన అంచనాలు రూపొందించాలని కోరారు. ప్రత్యేక సాంకేతిక బృందాన్ని ఏర్పాటు చేసి ప్రతి వాహనాన్ని పరిశీలించి, మరమ్మతులతో తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనుల్లో అవినీతి, నాణ్యతా లోపాలపై ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని సూర్య ఆరోపించారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి పూర్తి వివరాలను కౌన్సిల్‌కు అందించాలని కోరారు.

మహిళా కార్పొరేటర్‌కు కలెక్టర్ జారీ చేసిన నోటీసును వెనక్కి తీసుకునేలా కౌన్సిల్‌లో తీర్మానం చేయాలని, ప్రజా సమస్యలపై ప్రశ్నించే కార్పొరేటర్లపై ఒత్తిడి తీసుకురావడం సరికాదని సూర్య అన్నారు.

గణనాథుని ఆశీస్సులు అందరిపై ఉండాలి

- చిన్న కంజర్ల కౌన్సిలర్ మల్లేపల్లి శ్రీనివాస్

పఠాన్ చెరు, సెప్టెంబర్ 25 డీడీ9 వార్త

పఠాన్ చెరు మండలం చిన్న కంజర్ల గ్రామంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్, చిన్న కంజర్ల గ్రామంలో కొలువుదీరిన గణనాథుడికి ఇంద్రేశం మున్సిపాలిటీ, చిన్న కంజర్ల 1వ వార్డు కౌన్సిలర్ మల్లెపల్లి శ్రీనివాస్, వారి కుటుంబ సభ్యులు, లావణ్య, అనన్య శ్రీ, అక్షిత్ సాయి, ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాధుడు ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని విఘ్నేశ్వరుని వేడుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మల్లేపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు విఘ్నేశ్వరుని ఆశీస్సులతో సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు అందరూ ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం విగ్నేశ్వరుని లడ్డు వేలం పాటలో గణనాథులు లడ్డు కూడా దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్, కమిటీ సభ్యులు, భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ఆకాశమే హద్దుగా.. కెరీర్‌కు రెక్కలు!

- **ఏవియేషన్ రంగంలో శిక్షణకు పెద్దపల్లి జిల్లా యువతకు సువర్ణావకాశం**
- **రూ.1.09 లక్షల కోర్సు ఫీజును కలెక్టర్ భరిస్తారు**
- **ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదివిన యువతకు అవకాశం**

పెద్దపల్లి బ్యూరో, సెప్టెంబరు 25 (డీడీ9 వార్త):

విమానయాన రంగంలో రాణించి మంచి కెరీర్‌ను సాకారం చేసుకోవాలనుకునే యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నతంగా ఎదగాలని ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఏ. సాంబశివ రావు సూచించారు. హైదరాబాద్ ముషీరాం బాగ్‌లోని గో ప్లై క్యాంపస్ ఏవియేషన్ ట్రైనింగ్ సంస్థ ప్రతినిధులు గురువారం గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వచ్చి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు.

ఈ సందర్భంగా శిక్షణ పొందిన సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలానికి చెందిన బి. అక్షయ మాట్లాడుతూ.. తెలంగాణలో సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రత్యేక శ్రద్ధతో ఏవియేషన్ రంగంలో కెరీర్ స్థిరపరుచుకోవాలనుకునే యువతకు వారధి పథకం ద్వారా శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి, ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ లేదా డిగ్రీ పూర్తి చేసిన 18 నుంచి 27 సంవత్సరాల వయసున్న అవివాహిత యువతీ యువకులు ఈ అవకాశానికి అర్హులని తెలిపారు. ప్రతి బ్యాచ్‌లో 45 మందికి ఉచిత ప్రవేశం కల్పిస్తున్నారని, రూ.1,09,000 కోర్సు ఫీజును జిల్లా కలెక్టర్ భరిస్తారని వివరించారు.

ఆరు నుంచి ఎనిమిది నెలలపాటు వృత్తి నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, ప్రయాణికుల సేవలు, వ్యక్తిత్వ వికాసం, గ్రూమింగ్, విమానాశ్రయ నిర్వహణ తదితర అంశాల్లో సమగ్ర శిక్షణ ఇస్తారని తెలిపారు. శిక్షణ విజయవంతంగా పూర్తిచేసుకున్న వారికి దేశంలోని వివిధ విమానాశ్రయాల్లో ప్యాసింజర్ సర్వీస్ అసిస్టెంట్, బ్యాగేజ్ హ్యాండ్లింగ్ సర్వీస్, బిగ్ బడ్జీ తదితర విభాగాల్లో ఉద్యోగావకాశాలు లభించే అవకాశం ఉందన్నారు. నెలకు సుమారు రూ.18 వేల నుంచి రూ.25 వేల వరకు వేతనం పొందే అవకాశాలు ఉన్నాయని వివరించారు.



ఇప్పటికే శిక్షణ పొందిన రష్మిత, సుప్రియ, అయాన్ మాట్లాడుతూ.. ఏవియేషన్ రంగంలో స్థిరపడాలనుకునే యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాల ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రైవ్‌లో మొత్తం 65 మంది విద్యార్థులు పాల్గొనగా, డి. అక్షయ, చౌదరి శిరీష, అజ్మీరా కృష్ణవేణి, సాయి శ్రీజ, ఇషా ఫాతిమా, అఖిల, కావ్యశ్రీ మొత్తం ఏడుగురు ఎంపికైనట్లు ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డా. జీ. సుబ్బారావు, టీఎస్‌కేసీ మెంటార్ పి. ఉషారాణి తెలిపారు.

ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సవిత, నివేదిత, డా. ఏ. సురేష్, డా. సతీష్, శ్రీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీ బాలికల హాస్టల్ వార్డెన్‌పై చర్యలేవీ?

- **ఎస్టీ బాలికల హాస్టల్ వార్డెన్‌పై చర్యలేవీ?**
- **డిప్యూటేషన్‌తో చేతులు దులుపుకున్న ఐటీడీఏ అధికారులు**
- **విద్యార్థినుల ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరపాలి**
- **వార్డెన్‌ను సస్పెండ్ చేయాలి: పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి శివ ప్రశాంత్**

భద్రాచలం టౌన్, సెప్టెంబరు 25 (డీ డీ 9 వార్త)



భద్రాచలంలోని ఎస్టీ గర్ల్స్ హాస్టల్‌లో విద్యార్థినుల పట్ల వార్డెన్ అసభ్యకరంగా, అభ్యంతరకర పదజాలంతో మాట్లాడినట్లు వచ్చిన ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకుని వార్డెన్‌ను సస్పెండ్ చేయాలని పిడిఎస్ యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మునిగేలా శివ ప్రశాంత్ డిమాండ్ చేశారు. గత వారం జరిగినట్లు పేర్కొంటున్న ఈ ఘటనపై విద్యార్థినులు స్వయంగా తమకు ఎదురవుతున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారని ఆయన తెలిపారు. రాతపూర్వకంగా ఫిర్యాదులు చేసినప్పటికీ డీడీ, పీఓ స్థాయి అధికారులు తగిన చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. విద్యార్థినుల ఫిర్యాదులపై సమగ్రంగా విచారణ జరిపి, ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

కేవలం వార్డెన్‌కు డిప్యూటేషన్ ఇవ్వడంతో సమస్య పరిష్కారమైనట్లు భావించడం సరికాదని శివ ప్రశాంత్ విమర్శించారు. విద్యార్థినుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా హాస్టల్‌లో తగిన రక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

విద్యార్థినుల ఫిర్యాదులపై తక్షణమే నిష్పక్షపాత విచారణ చేపట్టి వార్డెన్‌పై చర్యలు తీసుకోకపోతే ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను ఆశ్రయించి ఫిర్యాదు చేస్తామని శివ ప్రశాంత్ హెచ్చరించారు.


భద్రాచలంలో నిమజ్జన ఘాట్‌లో నిమజ్జనంకు సిద్ధంగా ఉన్న గణనాథులు, భద్రాచలంలో కొనసాగుతున్న నిమజ్జన ప్రక్రియ


- **భద్రాచలంలో బారులు తీరుతున్న గణనాథులు**
- **రాష్ట్రవ్యాప్తంగా తరలివస్తున్న విగ్రహాలు**
- **కూనవరం రోడ్డు నుంచి గోదావరి వరకు 2 కి.మీ. మేర వాహనాల బారులు**
- **నిమజ్జనం అనంతరం సీతారాముడి దర్శనానికి పోటెత్తుతున్న భక్తులు**

భద్రాచలం టౌన్ , సెప్టెంబరు 25 (డీ డీ 9 వార్త)

గణేష్ నవరాత్రి ఉత్సవాలు ముగింపు దశకు చేరుకోవడంతో గణనాథుల నిమజ్జనాల కోసం భద్రాచలం వైపు విగ్రహాలు భారీగా తరలివస్తున్నాయి. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లోని పట్టణాలు, గ్రామాల్లో కొలువుదీరిన గణనాథులను భక్తులు ప్రత్యేక వాహనాల్లో భద్రాచలానికి తీసుకొస్తున్నారు. దీంతో భద్రాచలం పట్టణం శుక్రవారం గణనాథుల నిమజ్జనాలతో సందడిగా మారింది. రంగారెడ్డి, ఆదిలాబాద్ , హైదరాబాద్ , కరీంనగర్ , వరంగల్ , నిజామాబాద్ తదితర జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో విగ్రహాలు తరలివచ్చాయి. విగ్రహాలను తీసుకొచ్చే వాహనాల సంఖ్య ఒక్కసారిగా పెరగడంతో కూనవరం రోడ్డులోని జాతీయ రహదారి నుంచి గోదావరి ఒడ్డు వరకు సుమారు రెండు కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరాయి. గణనాథుల విగ్రహాలతో పాటు భక్తులు, నిర్వాహకులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో రహదారులపై రద్దీ నెలకొంది. నిమజ్జనం కోసం గోదావరి వైపు వెళ్లే వాహనాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా ఎప్పటికప్పుడు వాహనాలను క్రమబద్ధీకరిస్తూ పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. రాష్ట్రంలోని దూర ప్రాంతాల నుంచి గణనాథులను భద్రాచలానికి తీసుకొచ్చిన భక్తులు గోదావరిలో నిమజ్జనం అనంతరం సీతారామచంద్రస్వామివారి దర్శనం కోసం ఆలయం వైపు తరలివస్తున్నారు. దీంతో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలోనూ భక్తుల రద్దీ పెరిగింది. నిమజ్జన కార్యక్రమం పూర్తయిన తర్వాత స్వామివారిని దర్శించుకోవడం అనవాయితీగా భావిస్తున్న పలువురు భక్తులు కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకుంటున్నారు. భక్తుల సంఖ్య అధికంగా ఉండటంతో దేవస్థానం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తెల్లవారుజాము నుంచే భక్తులు పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారి దర్శనానికి తరలివస్తున్నారు. గోదావరి తీరంలో నిమజ్జన కార్యక్రమాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, మరోవైపు సీతారామచంద్రస్వామివారి దర్శనానికి వచ్చే భక్తులతో ఆలయ పరిసరాలు కిటకిటలాడుతున్నాయి. గణనాథుల నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భద్రతా చర్యలను ముమ్మరం చేశారు.

భద్రాచలంతో పాటు సమీపంలోని పర్ణశాలకు కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివెళ్తున్నారు. గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం భద్రాద్రి రాముడిని దర్శించుకోవడంతో పాటు పర్ణశాలలోని సీతారాముల పాదుకా ప్రాంతం, ఇతర ఆధ్యాత్మిక ప్రదేశాలను సందర్శిస్తున్నారు. దీంతో భద్రాచలం, పర్ణశాల ప్రాంతాల్లో భక్తుల సందడి కనిపిస్తోంది. మరో రెండు రోజుల పాటు గణేష్ నిమజ్జనాలు కొనసాగనున్న నేపథ్యంలో భద్రాచలానికి మరింత సంఖ్యలో గణనాథుల విగ్రహాలు తరలివచ్చే అవకాశం ఉంది. దీంతో పోలీసులు, దేవస్థానం అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది సమన్వయంతో ఏర్పాట్లను కొనసాగిస్తున్నారు. నిమజ్జనానికి వచ్చే భక్తులు పోలీసులకు సహకరించాలని, క్రమశిక్షణ పాటిస్తూ గోదావరి వద్ద భద్రతా సూచనలు పాటించాలని అధికారులు సూచిస్తున్నారు.







సందేశాత్మక చిత్రాలే సమాజానికవసరం

- **'తిరగబడ్డ మమకారం' లఘుచిత్రం ప్రివ్యూ**
- **సమాజానికి కొత్త సందేశం ఇస్తుందంటూ పలువురి ప్రశంస**

పెద్దపల్లి బ్యూరో, సెప్టెంబరు 25 (డీడీ9 వార్త):

సామాజిక సమస్యలను ఇతివృత్తంగా తీసుకుని రూపొందించిన సందేశాత్మక చిత్రాలు సమాజంలో మార్పునకు దోహదపడతాయని పలువురు అభిప్రాయపడ్డారు. కళాకారుడు చంద్రపాల్ స్వీయ నిర్మాణ, దర్శకత్వంలో రూపొందించిన 'తిరగబడ్డ మమకారం' లఘుచిత్రం ప్రివ్యూను శుక్రవారం స్థానిక చంద్రశేఖర్‌నగర్‌లోని నిరీక్షణ స్టూడియోలో ప్రముఖుల కోసం ప్రదర్శించారు.

ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు చంద్రపాల్ మాట్లాడుతూ.. తాము నిర్మించిన చిత్రం తమకు అద్భుతంగా అనిపించినప్పటికీ, అందులోని లోపాలను, సమాజంపై దాని ప్రభావాన్ని నిర్ణయించేది ప్రేక్షకులేనన్నారు. అందుకే సమాజ హితాన్ని కోరే ప్రముఖులకు ముందుగానే చిత్రాన్ని ప్రదర్శించి, వారి సూచనలు స్వీకరించి అవసరమైన మార్పులు చేసేందుకు 'వ్యక్తిగత సెన్సార్' విధానాన్ని పాటిస్తున్నట్లు తెలిపారు. చిత్రాన్ని వీక్షించిన అనంతరం పలువురు అతిథులు మాట్లాడుతూ.. నేటి వాస్తవ సామాజిక పరిస్థితులను ఇతివృత్తంగా తీసుకుని 'తిరగబడ్డ మమకారం' రూపొందించారని, సమాజానికి కొత్త సందేశాన్ని అందించే విధంగా చిత్రం ఉందని ప్రశంసించారు. ఈ చిత్రం ద్వారా ఒకరిద్దరిలోనైనా మార్పు తీసుకురాగలిగితే చిత్ర నిర్మాణం లక్ష్యం నెరవేరినట్లేనని అభిప్రాయపడ్డారు.

యూట్యూబర్లు కేవలం వినోదానికే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతతో ప్రజలకు ఉపయోగపడే సందేశాత్మక లఘుచిత్రాలను రూపొందించాలని సూచించారు. చిత్ర దర్శకుడు చంద్రపాల్‌తో పాటు నటీనటులు మేజిక్ రాజా, పోతు శంకరయ్య, అంజిబాబు, సిరిపురం శ్రీనివాస్, రజిత, సతీష్, శ్రీలతలను అభినందించారు. కార్యక్రమంలో ఇప్టా జాతీయ సమితి సభ్యులు కవ్వంపల్లి స్వామి, సీనియర్ పాత్రికేయులు దయానంద్ గాంధీ, విశ్రాంత ప్రభుత్వ అధికారి వెంకటేశ్వర్లు, ప్రముఖ న్యాయవాది వేల్పుల మురళీధర్ యాదవ్, మేజిక్ హరి, అశోక్ వేముల తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులతో పాఠశాల సిబ్బంది

- **గిరిజన మ్యూజియం కళాఖండాలు అద్భుతం**
- **నేటితరం విద్యార్థులకు గిరిజన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పిస్తున్నాయి**
- **ఐటీసీ భద్రాచలం పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ కిటుకుల ప్రశాంత్**

భద్రాచలం టౌన్, సెప్టెంబరు 25 (డీ డీ 9 వార్త)

భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియంలో ఏర్పాటు చేసిన ఆదివాసీ గిరిజనుల కళాఖండాలు, పురాతన వస్తువులు, సంప్రదాయ పనిముట్లు అద్భుతంగా ఉన్నాయని ఐటీసీ భద్రాచలం పబ్లిక్ స్కూల్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ కిటుకుల ప్రశాంత్ అన్నారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు, జీవన విధానాన్ని నేటితరం విద్యార్థులు ప్రత్యక్షంగా తెలుసుకునేలా మ్యూజియాన్ని తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. శుక్రవారం ఐటీసీ భద్రాచలం పబ్లిక్ స్కూల్ , జూనియర్ కాలేజ్ కు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, సిబ్బంది విహారయాత్రలో భాగంగా ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియాన్ని సందర్శించారు. మ్యూజియంలో ప్రదర్శనకు ఉంచిన గిరిజనుల జీవన విధానానికి సంబంధించిన వివిధ కళాఖండాలు, పురాతన వస్తువులు, వ్యవసాయ పనిముట్లు, వేట పరికరాలు, సంప్రదాయ వస్తువులు, వేషధారణకు సంబంధించిన అంశాలను విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కిటుకుల ప్రశాంత్ మాట్లాడుతూ.. కాలక్రమేణా కనుమరుగవుతున్న గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను భవిష్యత్ తరాలకు పరిచయం చేయడంలో ట్రైబల్ మ్యూజియం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. పాతతరం గిరిజనులు ఉపయోగించిన వస్తువులను సేకరించి వాటి చరిత్ర, ఉపయోగం తదితర వివరాలను విద్యార్థులకు అర్థమయ్యేలా తెలుగులో పొందుపరచడం వల్ల విషయాలను సులభంగా అర్థం చేసుకునే అవకాశం కలుగుతోందన్నారు.

మ్యూజియంలోని ప్రతి కళాఖండానికి సంబంధించిన సమాచారాన్ని స్పష్టంగా ప్రదర్శించడం వల్ల విద్యార్థుల్లో ఆసక్తి పెరిగిందన్నారు. పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు ప్రత్యేకంగా మ్యూజియం సందర్శనకు అవకాశం కల్పిస్తే తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను ప్రత్యక్ష అనుభవంతో అనుసంధానం చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఇలాంటి సందర్శనలు విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనా శక్తిని పెంపొందించడంతో పాటు ఆదివాసీ గిరిజనుల జీవన విధానం, సంస్కృతి, భాష, సంప్రదాయాలపై సంపూర్ణ అవగాహన కల్పిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకురాలు శిరీష రాజా, ఉపాధ్యాయినీలు రాజీబా, వల్లి మంజరి, విద్యార్థినులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నిత్యకల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

- **భద్రాద్రి రామయ్యకు వైభవంగా నిత్యకల్యాణం**

భద్రాచలం టౌన్, సెప్టెంబరు 25 (డీ డీ 9 వార్త)

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారికి నిత్యకల్యాణం వైభవంగా నిర్వహించారు. విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, కంకణధారణ, జీలకరబెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు, వేద ఆశీర్వచనంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పీఆర్టీయూ పోరాటం

- **పెండింగ్ డీపలు, పీఆర్సీ కోసం అలుపెరగని ఉద్యమాలు**
- **పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. రంగారావు**

బోనకల్,సెప్టెంబర్ 25, (డీడీ9 వార్త):



ఉద్యోగుల సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు పీఆర్టీయూ పోరాడుతూనే ఉంటుందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు తెలిపారు. శుక్రవారం బోనకల్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పీఆర్టీయూ మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంలో పీఆర్టీయూకు ప్రత్యేకమైన చరిత్ర ఉందన్నారు.పెండింగ్‌లో ఉన్న డీఏలు,పీఆర్సీ ప్రకటించే వరకు అలుపెరగని పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని కోరారు.ఈ సందర్భంగా ఎంఈఓ దామాల పుల్లయ్య మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ఉద్యోగ సంఘాల పాత్ర కీలకమని తెలిపారు. మండల పరిధిలోని సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే జాప్యం లేకుండా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర, జిల్లా నాయకులు గుత్తా శ్రీనివాసరావు, రేగళ్ల బ్రహ్మారెడ్డి, రత్నకుమార్, కాంతారావు, కొనకంచి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ మండల అధ్యక్షురాలిగా గంటెల ఝాన్సీ

సర్వసభ్య సమావేశం అనంతరం నూతన పీఆర్టీయూ మండల కమిటీని ఎన్నుకున్నారు.మండల అధ్యక్షురాలిగా గంటెల ఝాన్సీ, ప్రధాన కార్యదర్శిగా మద్దినేని వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారు.మండల కమిటీ సభ్యులుగా దుర్గాప్రసాద్, కొనకంచి రామ్మోహన్, బంధం కొండలరావు, సీహెచ్. విద్యాసాగర్, అరిగెల నరసింహారావు, ఒరుగు గంగరాజు, షేక్ సుభాని, మంగతాయి ఎన్నికయ్యారు.

జ్వరం వస్తే నిర్లక్ష్యం వద్దు.. వెంటనే పీ.హెచ్.సీని సంప్రదించాలి..

సెప్టెంబర్25. డిడి9 వార్త వెంకటాపురం.

గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా వెంకటాపురం మండలం ఏదిరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం పెంకువాగు గ్రామంలో ప్రత్యేక హెల్త్ క్యాంప్ నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గోపాల్‌రావు ఆదేశాల మేరకు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, సబ్‌సెంటర్ పరిధిలో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. తిప్పాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ చందా శిరీష ఆధ్వర్యంలో, ఎంపీహో బి. నారాయణ పర్యవేక్షణలో నిర్వహించిన శిబిరంలో గర్భిణులు, గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మొత్తం 29 మందికి వైద్య పరీక్షలు చేసి, అవసరమైన వారికి చికిత్స అందించారు. జ్వరం లక్షణాలతో వచ్చిన వారికి మలేరియా నిర్ధారణ కోసం ఆర్‌డీటీ పరీక్షలు నిర్వహించగా, మలేరియా కేసులు నిర్ధారణ కాలేదు.


పరిశుభ్రతపై ప్రత్యేక అవగాహన

జ్వరం వచ్చిన వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని వైద్య సిబ్బంది ప్రజలకు సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, ఇళ్ల చుట్టూ నీరు నిల్వ ఉండకుండా చూడడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని అవగాహన కల్పించారు. "సబ్బుతో చేతులు కడుక్కుందాం.. జబ్బులకు దూరంగా ఉందాం" అనే సందేశంతో ప్రజలకు ఆరోగ్య పరిరక్షణపై సూచనలు అందించారు.

వృద్ధులకు ప్రత్యేక వైద్య సేవలు

సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 1 వరకు నిర్వహిస్తున్న వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా వృద్ధులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. మధుమేహం, రక్తపోటు తదితర ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించి, ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ కోటిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ మోహన్ కృష్ణ, ఆశా కార్యకర్తలు నాగమణి, శిరీష, సమ్మక్క, గ్రామపంచాయతీ సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





వరద ముంపు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించిన ప్రజా ప్రతినిధులు.

- **అప్రమత్తంగా ఉండాలని లోతట్టు ప్రాంతాల ప్రజలకు సూచన.**

మణుగూరు. సెప్టెంబర్ 25(డి డి 9వార్త)

భద్రాద్రి జిల్లా,మణుగూరు మండలం, సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలో గల అశోక్ నగర్, రాజీవ్ గాంధీ నగర్, వాగు మల్లారం, రిక్షా కాలనీ తదితర ఏరియాల లోని వరద ముంపు ప్రాంతాల్లో సమితిసింగారం గ్రామపంచాయతీ కి చెందిన ప్రజాప్రతినిధులు శుక్రవారం విస్తృతంగా పర్యటించి స్థానికంగా ఉన్న ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తెలుసుకొని అవకాశమున్న సమస్యలను పంచాయతీ సిబ్బంది ద్వారా వెంటనే పరిష్కరింపజేశారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ,వాయుగుండం ప్రభావంతో రాష్ట్రమంతటా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయని, మరో 24 గంటల వరకు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతుండటంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు ఆందోళనకు గురి కాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఇండ్లలోకి వరద నీరు చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, రాత్రి వేళల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సమితి సింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, వార్డు సభ్యులు వేల్పుల నరేష్, వాంకుడోత్ నాగేంద్రబాబు, ఎదల పల్లి శారద, పంచాయతీ కార్యదర్శి జక్కుల అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




భద్రాచలం కోర్టు హాలు వద్ద ఆనందం వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

- **భద్రాచలంలో మూడో కోర్టు మంజూరు**
- **ఏజెన్సీ ప్రజలకు ఇకపై వేగంగా న్యాయం**

భద్రాచలం టౌన్,
సెప్టెంబరు 25 (డీ డీ 9 వార్త)

భద్రాచలంలో నూతనంగా 3వ కోర్టుగా జూనియర్ సివిల్ జడ్జి కమ్ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టు'ను మంజూరు చేసింది. భద్రాచలం ఏజెన్సీ ప్రాంత ప్రజలు, గిరిజనుల న్యాయ అవసరాలను దృష్టిలో ఉంచుకుని, భద్రాచలం బార్ అసోసియేషన్ చేసిన విజ్ఞప్తుల మేరకు ఈ కోర్టు మంజూరైంది. ఈ నూతన కోర్టు మంజూరుకు సంపూర్ణ సహకారం, మార్గదర్శకత్వం అందించిన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ భీమపాక నగేష్, జస్టిస్ కాజా శరత్ లకు భద్రాచలం బార్ అసోసియేషన్ ప్రతినిధులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కోర్టు ఏర్పాటుకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడాలి శ్రీనివాసన్ నాయకత్వంలో జనరల్ సెక్రటరీ పూసాల శ్రీనివాసాచారి, కార్యవర్గ సభ్యులు నిరంతరం కృషి చేశారని పేర్కొన్నారు. ఈ ప్రయత్నాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన సీనియర్, జూనియర్ న్యాయవాదులకు అభినందనలు తెలిపారు. కేసుల విచారణ వేగవంతమై త్వరితగతిన న్యాయం అందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. న్యాయవాదులకు కూడా ఈ కోర్టు ఏర్పాటు వృత్తిపరంగా ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. భద్రాచలంలో అదనపు జిల్లా కోర్టు సాధన దిశగా మూడో కోర్టు మంజూరు బలమైన తొలి అడుగని బార్ అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. 'న్యాయవాదుల ఐక్యమత్యమే మన బలం, ఆయుధం' అనే నినాదంతో భవిష్యత్తులో కూడా ఐక్యంగా పోరాడి భద్రాచలానికి అదనపు జిల్లా కోర్టును సాధించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడాలి శ్రీనివాసన్, జనరల్ సెక్రటరీ పూసాల శ్రీనివాసాచారి, జాయింట్ సెక్రటరీ తాతా లలిత, మాజీ అధ్యక్షుడు టి. చైతన్య, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు రావి రామ్మోహన్, వైఎస్ఆర్ శర్మ, అవులూరి సత్యనారాయణ, పామరాజు తిరుమలరావు, కె. అరుణశ్రీ, ఎంవి రమ, బండారు రమేష్, ఉప్పునాగేంద్ర, దాట్ల సంధ్య, రవితేజ, బీవీ కార్తీక్, బి. రామకృష్ణ, కొత్తపల్లి రాంబాబు, గాయత్రి, వై. రాజేష్, కోరాడ శ్రీనివాస్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



గెస్ట్ ఫ్యాకల్టీ నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలం టౌన్(డీ డీ 9 వార్త), సెప్టెంబరు

2026 -27 విద్యా సంవత్సరానికి ఖమ్మం రీజియన్ పరిధిలోని గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలల్లో తాత్కాలిక ప్రాతిపదికన గెస్ట్ ఫ్యాకల్టీగా పనిచేయడానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బోధన సిబ్బంది నియామకానికి దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో పీజీలో కనీసం 55 శాతం మార్కులతో పాటు నెట్, సెట్ లేదా పీహెచ్ డీలో ఏదైనా ఒక అర్హత కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలతో కూడిన ఖమ్మం రీజియన్ లో మహిళా కళాశాలల పరిధిలో మైక్రోబయాలజీ విభాగంలో రెండు గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. అర్హత కలిగిన ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల అభ్యర్థులు తమ దరఖాస్తులను విద్యార్హతలకు సంబంధించిన ధ్రువ పత్రాల నకళ్లను జతచేసి ఈ నెల 26వ తేదీ ఉదయం 10 గంటల నుంచి 28వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు కార్యాలయ పని దినాల్లో ప్రాంతీయ సమన్వయ అధికారి కార్యాలయం (గురుకులం), ఐటీడీఏ, భద్రాచలంలో నేరుగా సమర్పించాలని ఆర్ సీఓ గురుకులం అరుణకుమారి తెలిపారు. అభ్యర్థుల విద్యార్హతల్లో సాధించిన మార్కుల ఆధారంగానే ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఖాళీల సంఖ్యను పెంచడం, తగ్గించడం లేదా ప్రకటనను పూర్తిగా రద్దు చేసే అధికారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 9949723291 నంబర్ లో సంప్రదించాలని సూచించారు.

ఏరియాలో టైంరేటెడ్ ఖాళీల భర్తీ కోసం సర్క్యులర్ విడుదల చేయాలి..

- **నిలిపివేసిన పెట్రోల్ బంకు సేవలను పునరుద్ధరించాలి..**
- **జి.వెంకట కిరణ్ కుమార్ కార్పొరేట్ జి యం (పర్సనల్) ఐ ఆర్ & పి యం కు వినతి పత్రాన్ని అందచేసిన ఏరియా టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి.**

మణుగూరు. సెప్టెంబర్ 25(డి డి 9వార్త)

మణుగూరు సింగరేణి ఏరియా ఆధ్వర్యంలో అనేక సంవత్సరాలుగా కొనసాగుతున్న పెట్రోల్ బంక్‌ను ఆగస్టు నెలలో నిలిపివేయడంతో కార్మికులు, అధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే పెట్రోల్ బంక్‌ను పునరుద్ధరించి సింగరేణి ఆధ్వర్యంలోనే కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని మణుగూరు ఏరియా టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు కోరారు.
ఈ మేరకు కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయంలో జి. వెంకట కిరణ్ కుమార్, జనరల్ మేనేజర్ (పర్సనల్), ఐఆర్ & పీఎంను కలిసి వినతిపత్రం అందజేశారు.
ఈ సందర్భంగా నాగెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మణుగూరు ఏరియా ఏజెన్సీ ప్రాంతంతో పాటు సింగరేణి కాలనీలు, కార్మిక వాడలకు మణుగూరు పట్టణం సుమారు 12 కిలోమీటర్ల దూరంలో ఉందని తెలిపారు. ఏరియాలో సింగరేణి పెట్రోల్ బంక్ అందుబాటులో ఉండటం వల్ల ఇంతకాలం కార్మికులు, అధికారులు సౌకర్యంగా పెట్రోల్ పొందేవారని, ప్రస్తుతం బంక్‌ను నిలిపివేయడంతో ఇంధనం కోసం మణుగూరు పట్టణానికి వెళ్లాల్సి వస్తోందని అన్నారు. దీనివల్ల కార్మికులకు సమయం వృథా కావడంతో పాటు అదనపు ఆర్థిక భారం పడుతోందని పేర్కొన్నారు.
అదేవిధంగా మణుగూరు ఏరియాలో హెచ్ఈఎంఎం పోస్టులతో పాటు ఇతర డిజిగ్నేషన్‌లలో ఉన్న బ్యాక్‌లాగ్ ఖాళీలను భర్తీ చేసేందుకు టైం రేటెడ్ నోటిఫికేషన్‌ను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఖాళీల భర్తీ కోసం యాక్టింగ్ లు పొందిన కార్మికులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్నారని, త్వరితగతిన సర్క్యులర్ జారీ చేసి అర్హులైన కార్మికులకు అవకాశాలు కల్పించాలని అన్నారు.
ఏరియాలో చార్జర్ సేఫ్టీ ల్యాంప్ పోస్టులు కూడా అనేక సంవత్సరాలుగా ఖాళీగా ఉన్నాయని, వాటి భర్తీకి అవసరమైన విధివిధానాలను రూపొందించి వెంటనే ఖాళీలను భర్తీ చేయాలని కోరారు.
మణుగూరు ఏరియా నుంచి సత్తుపల్లి, కొత్తగూడెం ఏరియాల ఉపరితల విభాగాలకు వెళ్లేందుకు సర్వేస్ జనరల్ అసిస్టెంట్ల నుంచి దరఖాస్తులు స్వీకరించిన యాజమాన్యం, జూలై 8న వెబ్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు ప్రకటించి అనంతరం అర్ధాంతరంగా రద్దు చేయడం జరిగిందని తెలిపారు. సంబంధిత సర్క్యులర్ ప్రకారం పారదర్శకంగా వెబ్ కౌన్సెలింగ్ నిర్వహించి ఖాళీలను భర్తీ చేయాలని తెలిపారు
2025 సంవత్సరంలో అండర్‌గ్రౌండ్ విభాగంలో 190 మస్టర్లు, సర్ఫేస్ విభాగంలో 240 మస్టర్లు పూర్తి చేసిన మణుగూరు ఏరియా జనరల్ అసిస్టెంట్ ట్రైనీలు జనరల్ అసిస్టెంట్ పదోన్నతి పత్రాల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. పదోన్నతి పత్రాల జారీలో జరుగుతున్న జాప్యం వారి సర్వీస్ ప్రగతిపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున, అర్హులైన వారికి వెంటనే పదోన్నతి పత్రాలు అందజేయాలని కోరారు.



వీటితో పాటు మణుగూరు ఏరియాకు సంబంధించిన పలు సమస్యలను వినతిపత్రంలో పొందుపరిచి యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినట్లు నాగెల్లి వెంకటేశ్వర్లు తెలిపారు. సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని జీయం జి. వెంకట కిరణ్ కుమార్ సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.
ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ నాయకులు జంగం రాజ్ కుమార్, సాంబార్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.





వందేమాతరం గేయానికి 150 ఏళ్లు

- **గోదావరిఖనిలో మార్మోగిన దేశభక్తి గీతం**
- **7 విద్యాసంస్థల్లో 3,500 మంది విద్యార్థులతో ఏకకాలంలో వందేమాతర గీతాలాపన**
- **నమామి భారత్మ్'లో భాగంగా ప్రత్యేక కార్యక్రమం**

పెద్దపెల్లి బ్యూరో. సెప్టెంబర్ 25 (డీడీ9 వార్త):

"వందేమాతరం" గేయం రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా విద్యా భారతి అఖిల భారతీయ శిక్షా సంస్థాన్ ఆధ్వర్యంలో శుక్రవారం గోదావరిఖని పట్టణంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. "నమామి భారత్మ్" కార్యక్రమంలో భాగంగా ఉదయం 11 గంటలకు దేశవ్యాప్తంగా సామూహికంగా వందేమాతర గీతాన్ని ఆలపించే కార్యక్రమాన్ని నిర్వహించగా, గోదావరిఖనిలోనూ పలు విద్యాసంస్థల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.
శారదానగర్‌లోని *శ్రీ సరస్వతి శిశు మందిర్ (E/M)*తో పాటు స్పెక్ట్రా స్కూల్ పవర్‌హౌస్ కాలనీ, విశ్వభారతి హైస్కూల్ ఎన్ టి పి సి, నవోదయ హైస్కూల్, సెయింట్ జోసెఫ్ హైస్కూల్, డ్రీమ్‌క్రాఫ్ట్ స్కూల్ ఎన్టిపిసి, కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల మార్కండేయ కాలనీ, కాకతీయ జూనియర్ కాలేజ్ అడ్డగుంటపల్లి, తదితర విద్యాసంస్థల్లో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా విద్యాసంస్థల్లో సుమారు 3,500 మంది విద్యార్థులు ఒకే సమయంలో వందేమాతర గేయాన్ని ఆలపించారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, విద్యాసంస్థల ప్రతినిధులు,తల్లిదండ్రులు,ఇతరసభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.భారత స్వాతంత్ర్యోద్యమ కాలంలో వందేమాతర గేయం ప్రజల్లో జాతీయ చైతన్యాన్ని,దేశభక్తి భావాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషించిందని నిర్వాహకులు పేర్కొన్నారు. వందేమాతర గేయం 150 ఏళ్ల చారిత్రక ప్రస్థానాన్ని యువతకు పరిచయం చేయడం, వారిలో దేశభక్తి,జాతీయ సమైక్యత,భారతీయ సంస్కృతి పట్ల అవగాహనను పెంపొందించడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.దేశవ్యాప్తంగా 25,000కు పైగా ప్రాంతాల్లో కోటి మందికి పైగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజలు ఏకకాలంలో వందేమాతర గీతాన్ని ఆలపించేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహక సంస్థ వెల్లడించింది.








గోండికోయ నిఘంటువు వర్క్ షాప్ కు పకడ్బందీ ఏర్పాట్లు

భద్రాచలం టౌన్, సెప్టెంబరు 25 (డీ డీ 9 వార్త)

గోండికోయ భాషా ప్రమాణీకరణ నిఘంటువు వర్క్ షాప్ ను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు, కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ సూచించారు. వచ్చే నెల 2వ తేదీ నుంచి 5వ తేదీ వరకు నిర్వహించనున్న 12వ జాతీయ గోండికోయ భాషా ప్రమాణీకరణ వర్క్ షాప్ ఏర్పాట్లపై శుక్రవారం ఐటీడీఏ కాన్ఫరెన్స్ హాలులో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డేవిడ్ రాజ్ మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్ గఢ్, ఒడిశా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, జార్ఖండ్, అసోం రాష్ట్రాల నుంచి సుమారు 120 మంది కోయగోండి ప్రతినిధులు, ఆదివాసీ ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రముఖులు, తెలంగాణ రాష్ట్ర మంత్రులు, అధికారులు వర్క్ షాప్ లో పాల్గొంటారని తెలిపారు. వారికి వసతి, భోజనం తదితర సౌకర్యాల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అధికారులు, కమిటీ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఐదు రోజుల పాటు జరిగే కార్యక్రమానికి సంబంధించి కార్యాచరణ ప్రణాళిక, రోజువారీ కార్యక్రమాల షెడ్యూల్ ను ముందుగానే సిద్ధం చేసుకోవాలని అన్నారు. అతిథులు కార్యక్రమానికి హాజరై తిరిగి వెళ్లే వరకు అన్ని ఏర్పాట్లను బాధ్యతల వారీగా పర్యవేక్షిస్తూ వర్క్ షాప్ ను విజయవంతం చేయాలని సూచించారు. సమన్వయ సమావేశంలో ఏపో సున్నం రాంబాబు, పీఎంఆర్సీ ప్రిన్సిపాల్ డాక్టర్ వీరు నాయక్, ఏటీడీఓ రాధమ్మ, మ్యూజియం ఇన్ చార్జి వీరాస్వామి, కమిటీ కన్వీనర్ నెహ్రూ, వర్కింగ్ మెంబర్లు కన్నయ్య, రాధాకృష్ణ మూర్తి, వెంకటరత్నం, ధారయ్య, కళ్యాణ్ పాల్గొన్నారు.



పెద్ద చెరువుకు జలకళ.. గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

- **ప్రత్యేక పూజలు నిర్వహించిన లింగాల జగదీశ్ చందర్ రెడ్డి**

జనగామ సెప్టెంబర్ 25(డిడి 9 వార్త)బ్యూరో

ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఇబ్రహీంపూర్ పెద్ద చెరువు పూర్తిస్థాయిలో నిండింది. మత్తడి పోస్తుండటంతో గ్రామంలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీశ్ చందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ పోకల శ్రీనివాస్ చెరువు వద్ద గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, రైతులకు పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. మత్తడి నీటిని చూసి గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు.
కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు కోళ్ళ రవి గౌడ్, మండల అధ్యక్షుడు గాదె మహేందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ చింత నరేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు మేడిపల్లి నరేష్, అక్కెనపల్లి సత్యనారాయణ భాస్కర్ రెడ్డి,ఉప్పరి రాజేందర్ మాటూరి పోశెట్టి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

స్వల్పంగా పెరుగుతున్న గోదావరి

భద్రాచలం టౌన్, సెప్టెంబరు 25 డీ డీ 9 వార్త

భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం స్వల్పంగా పెరుగుతోంది. గోదావరి ఎగువ ప్రాంతాలతో పాటు చత్తీస్‌గడ్‌లో భారీ వర్షాలు కురుస్తుండటంతో గోదావరి నీటి మట్టం నెమ్మదిగా పెరగడం ప్రారంభించింది. గురువారం అర్ధరాత్రి 12 గంటల 17.40 అడుగులున్న నీటిమట్టం శుక్రవారం ఉదయం 6 గంటలకు 17.80 అడుగులకు, 9 గంటలకు 18 అడుగులకు చేరింది. 11 గంటలకు 18.80 అడుగులకు, మధ్యాహ్నం 12 గంటలకు 19.30, సాయంత్రం 4 గంటలకు 20.10 అడుగులకు చేరుకుంది. మరింతగా పెరిగే అవకాశం ఉన్నట్లు నీటిపారుదల శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.



మేడారం ప్రాంతంలో 30 పడకల హాస్పిటల్ మంజూరు చేసిన మంత్రికి ప్రత్యేక ధన్యవాదములు

- ఊరట్టం జీపీ కొత్తూరు లో ఏర్పాటు చేసే అవకాశం ఉంది
- నెక్స్ట్ బ్యాంకు కూడా మంజూరు మాలక్ష్యం
- సీతక్క యువసేన అధ్యక్షులు చెర్వ రవీందర్

తాడ్వాయిడిడి9 వార్త

తాడ్వాయి మండలంలోని మేడారం ప్రాంతముకు 30 పడకల హాస్పిటల్ మంజూరు చేసిన పంచాయతీ రాజ్ మంత్రి సీతక్కకి మేడారం చుట్టూ ప్రక్కల 18 గ్రామాల ప్రజలందరి తరుపున ప్రత్యేక ధన్యవాదములు అని సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్వ రవీందర్ అన్నారు.మేడారం ప్రాంతంలో హాస్పిటల్ కావాలి అని మేము 2024 ఆగస్టు 4వ తారీకున మొదటి సారి మంత్రి సీతక్క ద్రుష్టికి తీసుకెళ్లి దరఖాస్తు ఇవ్వడం జరిగింది అని హాస్పిటల్ ఏర్పాటు చేసినట్లు అయితే మేడారం పరిసరాల్లో ఉన్న ఊరట్టం, రెడ్డి గూడెం, కొండాయి, మల్యాల, కామరాం, ఊరట్టం, కన్నెపల్లి, కొత్తూరు, సింగారం, నార్లపూర్, బసగూడెం, వెంగ్లాపూర్, ఎల్బాక, పడిగాపూర్, ముత్తాపూర్, ప్రాజెక్టు నగర్, బయక్కపేట మొదలగు గ్రామాలలోని ప్రజలకు మెరుగైన వైద్యం అంది జీవన్ ప్రమాణం పెరుగుతుంది అని అన్నారు కాబట్టి మా మేడారం ప్రాంతం ప్రజలందరి తరుపున మరొకసారి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నాం అని అలాగే మేడారం ప్రాంతం ప్రాంతంలో బ్యాంకు ఏర్పాటు చేయాలి అని త్వరలో మంత్రి సీతక్క ద్రుష్టికి తీసుకెళ్తున్నట్లు తెలిపారు



తాడ్వాయి మండల రైతులంతా తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ నమోదు చేసుకోవాలి

- తాడ్వాయి మండల ఏఈఓ రాజకుమార్
- వ్యవసాయ శాఖలో రైతులు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా ముందుగానే రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని తెలిపారు
- ఈనెల రిజిస్ట్రేషన్ ఇంకా నాలుగు రోజులు మాత్రమే సమయం ఉంది తేదీ :
- 27,28,29,30 వరకు

తాడ్వాయి డిడి9 వార్త



తాడ్వాయి మండల గ్రామపంచాయతీ పరిధిలోగల రైతులంతా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ వ్యవసాయ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ వ్యవసాయ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని తెలిపారు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకొని రైతులకు ఎరువుల బుకింగ్ సబ్సిడీపై వ్యవసాయ పరికరాలను పొందడము పిఎం కిసాన్ రైతు భరోసా పంటల అమ్మకాలు తదితర వ్యవసాయ శాఖకు సంబంధించిన పథకాలు సేవ లబ్ధి పొందడంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు అందువల్ల గడువులోగా రైతులంతా రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు రైతులు తమ ఆధార్ కార్డుకు అనుసంధానమైన మొబైల్ నెంబర్ పట్టా పాస్ బుక్ ఆధార్ కార్డుతో స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని సూచించారు అదేవిధంగా సమీపంలోని మీసేవ లేదా సీఎస్సీ కేంద్రాలలోకూడా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని ఏఈఓ రాజకుమార్ తెలిపారు ముందుగానే రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని తెలిపారు

రైతులకు విజ్ఞప్తి :

ప్రతి వ్యక్తికి ఆధారం ఎంత ముఖ్యమో ప్రతి రైతుకి ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఐడి అంతే ముఖ్యం ఎరువులను యాప్ ద్వారా బుకింగ్ చేసుకోవడానికి ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఐడి తప్పనిసరి ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఐడి లేకపోతే యాప్ లో మీభూమి వివరాలు ఓపెన్ కావు పెండింగ్ రైతులు వెంటనే వ్యవసాయ అధికారులు (ఏఈఓఎస్) మీ సేవలో సంప్రదించండి

ఆఖరి తేదీ: 30/09/2026 బుధవారం

వ్యవసాయ శాఖ
SS తాడ్వాయి మండలం
మొబైల్ నెంబర్ :8712499930



గురుకులంలో ఎలుకల కలకలం

జనగామ సెప్టెంబర్ 25 (డిడి 9వార్త)బ్యూరో

14 మంది విద్యార్థినులకు గాయాలు.. పరామర్శకు వెళ్లిన ఎర్రబెల్లిని అడ్డుకున్న పోలీసులు

జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఎలుకలు 14 మంది విద్యార్థినులను కరవడంతో కలకలం రేగింది. నిద్రిస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకోగా, బాధితులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు విద్యార్థినులను పరామర్శించేందుకు పాఠశాలకు వెళ్లారు. అయితే పోలీసులు ఆయనను గేటు వద్దే అడ్డుకోవడంతో బీఆర్ఎస్ నాయకులతో కలిసి అక్కడే ధర్నాకు దిగారు. విద్యార్థినుల భద్రత విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు.

ఎలుకల బెడదపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని, గురుకులాల్లో విద్యార్థులకు కనీస వసతులు కల్పించాలని ఎర్రబెల్లి డిమాండ్ చేశారు. విద్యార్థినుల పరిస్థితిని సాంఘిక సంక్షేమ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.విద్యార్థినుల తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంలో నిర్లక్ష్యం జరిగిందన్న విమర్శలు కూడా వెల్లువెత్తాయి. ఘటనపై సమగ్రంగా విచారణ జరిపి, భద్రతా చర్యలు చేపట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.



మార్గమధ్యంలోనే ప్రసవం పండంటి మగబిడ్డ జననం..

- పాత్రపురం సమీపంలో సుఖప్రసవం.. తల్లీబిడ్డ క్షేమం

సెప్టెంబర్ 25 డిడి9 వార్త వెంకటాపురం.

ప్రసవ వేదనతో ఆసుపత్రికి బయలుదేరిన మహిళకు మార్గమధ్యంలోనే ప్రసవం జరిగింది. వెంకటాపురం మండలం పాలెం గ్రామానికి చెందిన సున్నం భాగ్యవతి (26), భర్త సున్నం నాగరాజు. ప్రసవం కోసం పాలెం నుంచి వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా పాత్రపురం సమీపానికి చేరుకునే సమయంలో ఆమెకు ప్రసవం జరిగింది. ఆమె పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది.

భాగ్యవతికి ఇది నాల్గవ కాన్పు. అత్యవసర పరిస్థితుల్లో సిబ్బంది సమయస్ఫూర్తితో స్పందించి తల్లీబిడ్డకు అవసరమైన ప్రాథమిక సహాయం అందించారు. అనంతరం తల్లీబిడ్డను వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రికి సురక్షితంగా తరలించారు.

ప్రస్తుతం తల్లీబిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. అత్యవసర సమయంలో సేవలందించిన ఈఎంటీ సతీష్, పైలట్ కుమార్ స్వామి సేవలను కుటుంబ సభ్యులు అభినందించారు.



ఆట స్థలంలో మొక్కలు నాటడం విరమించుకోవాలని విజ్ఞప్తి

ఆదిలాబాద్ జిల్లా: సోనాల మండలం
సెప్టెంబర్ 25: (డిడి 9 వార్త న్యూస్):

జిల్లాలోనే ప్రఖ్యాతి గాంచిన మన సోనాల ఆట స్థలంలో అధికారులు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. దీనివలన మన గ్రౌండ్ లో కొంత స్థలాన్ని కోల్పోవాల్సి వస్తుంది. ఈ విషయం తెలుసుకున్న సోనాల యువ నాయకులు వెంటనే సోనాల మండల ఎంపిడిఓ వద్దకు వెళ్లి ఈ మొక్కలు నాటే కార్యక్రమాన్ని విరమించుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. మరియు ఆ చెట్లను వేరే స్థలంలో నాటాలని, నాటే కార్యక్రమంలో తాము కూడా భాగస్వాములు అవుతామని తెలియజేయడంతో వారు సానుకూలంగా స్పందించారు.

ఈ కార్యక్రమంలో సోనాల సర్పంచ్ బిందుజ సుధీర్ రెడ్డి, ఇర్ల అభిలాష్, తుల శ్రీకాంత్, మృణాళ్ గౌడ్, సంతోష్ తదితరులు ఉన్నారు.





వినాయక నిమజ్జనంలో డీజే హల్‌చల్.. కేసు నమోదు..!


- కొప్పులలో నిబంధనలకు విరుద్ధంగా డీజే ఏర్పాటు -డీజే వాహనం సీజ్

శాయంపేట, సెప్టెంబర్ 25, డి డి 9వార్త

వినాయక నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసులు విధించిన నిబంధనలను ఉల్లంఘించి డీజే ఏర్పాటు చేసిన ఘటనపై హన్మకొండ జిల్లా శాయంపేట పోలీసులు కేసు నమోదు చేశారు.మండలంలోని కొప్పుల గ్రామంలో గురువారం రాత్రి నిర్వహించిన వినాయక నిమజ్జన కార్యక్రమంలో నిబంధనలకు విరుద్ధంగా డీజే వినియోగిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు.రేగొండ మండలం నిజాంపల్లి గ్రామానికి చెందిన డీజే నిర్వాహకుడు చింతల సురేష్ నిబంధనలకు విరుద్ధంగా డీజే ఏర్పాటు చేసినట్లు గుర్తించారు.దీంతో పోలీసులు డీజే వాహనం టీఎస్ 27 టీ 1906ను సీజ్ చేసి, నిర్వాహకుడు చింతల సురేష్‌పై కేసు నమోదు చేసినట్లు శాయంపేట ఎస్ఐ పరమేశ్వర్ తెలిపారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు....

వినాయక నిమజ్జనాల సందర్భంగా డీజేలకు ఎక్కడా అనుమతి లేదని ఎస్ఐ పరమేశ్వర్ స్పష్టం చేశారు. నిమజ్జన కార్యక్రమాల్లో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అయినప్పటికీ నిబంధనలను ఉల్లంఘించి డీజేలు ఏర్పాటు చేస్తే సంబంధిత నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిమజ్జన కార్యక్రమాల్లో పాల్గొనే నిర్వాహకులు పోలీసుల సూచనలు,నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.శాంతియుతంగా వేడుకలు నిర్వహించేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్ఐ కోరారు. నిబంధనలకు విరుద్ధంగా డీజేలు ఏర్పాటు చేయడం, ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరించడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. వినాయక నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా ముగిసేలా పోలీసు శాఖ అప్రమత్తంగా వ్యవహరిస్తోందని, ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా చర్యలు చేపడుతున్నామని ఎస్ఐ పరమేశ్వర్ తెలిపారు.





రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి తాడ్వాయి పోలీసుల కేసు నమోదు

- తాడ్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని తాడ్వాయి పస్రా ప్రధాన రహదారిపై, కొండపర్తి సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది.

తాడ్వాయి డిడి9 వార్త



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారం పెద్ద తండాకు చెందిన దరావత్ భద్రు, S/o జోగ్య, వయస్సు 45 సంవత్సరాలు, తన కుటుంబ సభ్యులు మరియు బంధువులతో కలిసి, ఇటీవల మృతి చెందిన తన పెద్దనాన్న దరావత్ భద్రు, S/o కస్సా అస్తికలను భద్రాచలంలోని గోదావరి నదిలో కలిపేందుకు బొలెరో వాహనం నం. AP29TA7988లో భద్రాచలం వెళ్లి, కార్యక్రమాలు ముగించుకొని తిరిగి వస్తున్నారు. భద్రాచలం నుండి బయలుదేరి తాడ్వాయి వైపు వస్తుండగా, కొండపర్తి సమీపంలో ఎదురుగా వస్తున్న TGRTC బస్సు నం. TS03J0400ను దాని డ్రైవర్ డేగ కిషోర్, S/o వెంకటయ్య, వయస్సు 45 సంవత్సరాలు అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా మరియు రాంగ్ రూట్‌లో నడుపుతూ వచ్చి బొలెరో వాహనాన్ని ఢీకొట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఈ ప్రమాదంలో బొలెరో వాహనంలో ప్రయాణిస్తున్న దరావత్ భద్రుకు తలకు తీవ్ర గాయాలు కాగా, చికిత్స నిమిత్తం ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే సమయంలో మృతి చెందినట్లు సమాచారం. అలాగే దరావత్ సరోజ, దరావత్ నేహా, దరావత్ సక్రూ, దరావత్ బుజ్జమ్మ, బుక్యా జ్యోతి, దరావత్ వెంకన్న, దరావత్ అనిత తదితరులకు గాయాలైనట్లు తెలిసింది.

సమాచారం అందుకున్న వెంటనే తాడ్వాయి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి సంబంధించిన వివరాలను సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి, గాయపడిన వారికి వైద్య చికిత్స అందించబడింది ఈఘటనపై మృతుడి బంధువు దరావత్ నగేశ్ ఎండ్‌ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు.

ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం పోలీస్ స్టేషన్

భారీ వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి

- నార్లపూర్ మేడారం ఎస్సై అచ్చ కమలాకర్
- వాగులు వంకలు దాటొద్దు జాగ్రత్తగా ఉండాలి విద్యుత్ స్తంభాలు వైర్లకు దూరంగా ఉండండి

తాడ్వాయిDD9 వార్త



తెలంగాణ రాష్ట్రం బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రానున్న వారం రోజుల్లో భారీ అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నైపద్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై కమలాకర్ సూచించారు రైతులు యువతి యువకులు ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటికి రావద్దన్నారు చిన్నారులు నీటి గుంటలు చెరువులు వాగుల వైపు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు విద్యుత్ స్తంభాలు తెగిపడిన విద్యుత్ వైర్లను తాకవద్దని వాటికి దూరంగా ఉండాలని హెచ్చరించారు అనవసరంగా వాగులు వంకలు కాలువలు దాటేందుకు ప్రయత్నించవద్దన్నారు రాష్ట్రంలో కురుస్తున్న అతి భారీ వర్షాలు నైపద్యంలో మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నాను రైతు సోదరుల పొలాల వద్ద విద్యుత్ తీగలు నీటి ప్రవాహాలు మరియు ప్రమాదకర ప్రాంతాల పట్ల అప్రమతంగా ఉండాలి అలాగే విద్యార్థులు కూడా వర్షాల సమయంలో బయట సంచరించకుండా తల్లితండ్రుల సూచనలు పాటించాలని అని అన్నారు

ఎరువుల విక్రయాల్లో నిబంధనలు పాటించాల్సిందే..!

- క్యూఆర్ కోడ్ ఉన్న రైతులకే ఎరువుల విక్రయం
- ఎంఆర్‌పీకి మించి విక్రయిస్తే కఠిన చర్యలు
- స్టాక్,ధరల వివరాలు స్టాక్ బోర్డుపై స్పష్టంగా ప్రదర్శించాలి
- పరకాల ఏడిఏ అవినాష్ వర్మ

శాయంపేట, సెప్టెంబర్ 25,డి డి 9వార్త



రైతులకు ఎరువుల విక్రయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను ప్రతి ఎరువుల డీలర్ తప్పనిసరిగా పాటించాలని వ్యవసాయ శాఖ అధికారులు స్పష్టం చేశారు. శాయంపేట మండలంలోని పలు ఎరువుల డీలర్ అవుట్‌లెట్లను పరకాల ఏడిఏ అవినాష్ వర్మ,శాయంపేట మండల వ్యవసాయ అధికారి ప్రియదర్శిని తో కలిసి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఏడీఏ డీలర్ దుకాణాల్లో ఎరువుల నిల్వలు,విక్రయ విధానం,ధరలు,స్టాక్ బోర్డుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు.రైతులకు ప్రభుత్వం అందిస్తున్న ఫ్రెమ్ వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్ యాప్ ద్వారా తమకు అవసరమైన అన్ని రకాల ఎరువులను ముందుగానే బుక్ చేసుకోవాలని సూచించారు.బుకింగ్ చేసుకున్న రైతులు పొందిన క్యూఆర్ కోడ్ ఆధారంగానే ఎరువులను విక్రయించాలని డీలర్లకు ఆదేశించారు.

ఎంఆర్‌పీకి మించి విక్రయిస్తే చర్యలు....

ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ఠ చిల్లర ధర ఎంఆర్‌పీకి మాత్రమే రైతులకు విక్రయించాలని స్పష్టం చేశారు. రైతుల నుంచి ఎలాంటి అదనపు మొత్తాన్ని వసూలు చేయరాదని డీలర్లను ఆదేశించారు. ఎరువుల ధరల విషయంలో రైతులకు పూర్తి పారదర్శకత ఉండేలా చూడాలని సూచించారు.ప్రతి డీలర్ దుకాణంలో అందుబాటులో ఉన్న ఎరువుల రకాలు,వాటి నిల్వ పరిమాణం,ధరలకు సంబంధించిన వివరాలను స్టాక్ బోర్డుపై స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు. స్టాక్ బోర్డును ప్రతిరోజూ తాజా సమాచారంతో నవీకరించాలని తెలిపారు.రైతులు తమకు అవసరమైన ఎరువుల లభ్యత, ధరలను సులభంగా తెలుసుకునే విధంగా దుకాణాల్లో పూర్తి వివరాలు అందుబాటులో ఉంచాలని సూచించారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు...

ఎరువుల విక్రయాల్లో నిబంధనలను ఉల్లంఘించినా, రైతుల నుంచి అదనపు డబ్బులు వసూలు చేసినా, క్యూఆర్ కోడ్ లేకుండా ఎరువులు విక్రయించినా లేదా స్టాక్ వివరాలను సక్రమంగా ప్రదర్శించకపోయినా విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తామని ఏడీఏ హెచ్చరించారు.నిబంధనలు ఉల్లంఘించే డీలర్లపై వ్యవసాయ శాఖ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎరువుల కొనుగోలు సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా,అదనపు ధరలు వసూలు చేసినా లేదా ఇతర సమస్యలు ఉన్నా వెంటనే సంబంధిత వ్యవసాయ అధికారులను సంప్రదించి ఫిర్యాదు చేయాలని సూచించారు.రైతుల నుంచి అందిన ఫిర్యాదులపై విచారణ చేపట్టి,వాస్తవాలు నిర్ధారణ అయితే నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులకు సకాలంలో అవసరమైన ఎరువులు అందేలా డీలర్లు వ్యవసాయ శాఖకు సహకరించాలని ఏడీఏ సూచించారు.

తెలంగాణ తెలుగు దేశం పార్టీ సామాజిక
న్యాయం కోసం పోరాటం చేస్తుంది

- **ములుగు జిల్లా గిరిజన ప్రాంతం ఇక్కడ గిరిజనులే పాలకులు అని పార్లమెంటు సాక్షిగా రాజ్యాంగం కల్పించింది.**

తాడ్వాయి డిడి9 వార్త

తెలుగు దేశం పార్టీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కులాల సంక్షేమం కోసం సమైక్యాంధ్ర లోను ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు పని చేస్తువారి అభివృద్ధి సంక్షేమం కోసం పనిచేస్తు న్నాడు ములుగు జిల్లాలో కూడా టిడిపి విధానాలను ప్రచారం చేస్తున్నాం తెలుగు తమ్ముళ్ళను తిరిగి తమ గూటికి రావాలని తెలంగాణలో తెలుగు దేశం పార్టీ రాబోయే ఎన్నికల్లో పోటీ చేస్తుందని తెలిపినందున తెలుగు దేశం పార్టీ పూర్వ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నాయకులను అభిమానుల ను సమైఖ్య పరుస్తున్నాం . మొన్న 22A వలన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నాయకులం కలిసి ములుగు జిల్లా కలెక్టర్ ని కలిసి సామాన్య పేద ప్రజల భూములను లాక్కో వద్దని చంద్రబాబు నాయుడు పాలనలో ప్రభుత్వ భూముల్లో ఇళ్ల స్థలాలను ఇచ్చి అదుకొన్నారని ఏజెన్సీలో గిరిజనుల పోడు వ్యవసాయభూములకు పట్టాలిచ్చా రని అటువంటి పేద ప్రజల గిరిజనులకు 22A ద్వారా అన్యాయం జరుగ కుండా చూడాలని జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం కూడా సమర్పించినాము

ఎస్సీ ఎస్టీ బీసీ కులాల్లో ఐక్యత పెరగాలి బాబు నాయుడు పార్టీ గెలువాలి అప్పుడే తెలంగాణలో సామాజిక న్యాయం జరు గుతుందని ఘంటా పదంగా ప్రచారం చేస్తున్నాం పార్టీ బలో పేతం కోసం కృషి చేస్తున్న నన్ను తెలుగు దేశం పార్టీ నుండి సస్పెండ్ చేయాలని హైదారాబాద్ లో ఉండే అనంత రెడ్డి ద్వారా తెలుగు దేశం పార్టీ పేరు చెప్పుకొని గత ఎన్నికల్లో అమ్ముడు పోయిన అనంత రెడ్డి అతని అను చరులు కలిసి నన్ను సస్పెండ్ చేయాలని పట్టు బట్టడం వెనుక కాంగ్రెస్ లో అగ్రకుల కాంట్రాక్టర్ కుట్రలు దాగి ఉన్నాయని దేవా నాయక్ ఆరోపించారు

మునిగి పోయే నావను కాంట్రాక్టర్ లు అనంత రెడ్డి కాపాడాలి అనే ప్రయత్నం లో ఉన్నారని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇక్కడ చిల్లులు పడి తుప్పుపట్టిన నావను పార్టీని ఎవరు కాపాడలేరని

ఇక్కడ రాబోయే ఎన్నికల్లో మార్పు జరుగు తుంది అని ప్రజలు ప్రత్యామ్నాయ కోసం ఆ లోసిస్తున్నారు నాయక్ వస్తున్నారు గెలుపు తథ్యం దేవా నాయక్ తెలిపారు



దీన్‌దయాళ్ ఉపాధ్యాయ సేవలు స్ఫూర్తిదాయకం
ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

నిజామాబాద్, సెప్టెంబర్ 25 (డిడీ 9 వార్త):

పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ సేవలు, ఆలోచనలు సమాజానికి స్ఫూర్తిదాయకమ ని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారా యణ గుప్తా అన్నారు. శుక్రవారం ఆయన జయంతి సందర్భంగా నగరంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో చిత్రపటానికి నివా ళులర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలోని చివరి వ్యక్తి అభివృద్ధి చెందే వరకు దేశ అభివృద్ధి సంపూర్ణం కాదనే భావనతో అంత్యోదయ సిద్ధాంతాన్ని ప్రతిపాదించారని తెలిపారు. దేశసేవ, సామాజిక సమరసత కోసం దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చేసిన కృషి చిరస్మరణీయమ ని పేర్కొన్నారు.

ఏకాత్మ మానవవాదం ద్వారా మనిషి, సమాజం, దేశం పరస్పరం అనుసంధా నమై ఉన్నాయని ఆయన వివరించారని ఎమ్మెల్యే తెలిపారు. అభివృద్ధి ఫలాలు చివరి వ్యక్తి వరకు చేరేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్ నాగోల్ల లక్ష్మీనారాయణ, మహిళా మోర్చా అధ్యక్ష రాలు వనిత, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు పు రుషోత్తం, కార్పొరేటర్లు శ్రావణ్ కుమార్, స్రవంతి వినోద్ రెడ్డి, ప్రసూన శ్రీనివాస్, వైష్ణవి సుధా, బొబ్బిలి సువర్ణ వేణుగోపాల్, సుమిత్ర కిషోర్, మండల అధ్యక్షుడు గడ్డం రాజు తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారుల చేతికి స్మార్ట్ రేషన్ కార్డులు

నిజామాబాద్, సెప్టెంబర్ 25 (డిడీ 9 వార్త):

అర్హులైన పేద కుటుంబాలకు ఆహార భద్ర తను మరింత పటిష్టం చేసే దిశగా ప్రభు త్వం అందజేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం కమ్మర్‌పల్లి మండలం ఉప్లూర్ గ్రామంలో శుక్రవారం జరిగింది. గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వ హించిన కార్యక్రమంలో సర్పంచ్ ఏనుగం దుల శైలేందర్ లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రేషన్ కార్డుల ద్వారా పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందడంతో పాటు ఆహార భద్రతకు భరోసా కలుగుతుందని తెలిపారు. పేద ప్రజలు కడుపునిండా భోజనం చేసేలా సన్నబియ్యం పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.

బాల్కొండ నియోజకవర్గంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా నియోజక వర్గ ఇన్‌చార్జ్ ముత్యాల సునీల్ చేస్తున్న కృషిని సర్పంచ్ అభినందించారు. గ్రామ ప్రజలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందించేందుకు ప్రజాప్రతినిధులు, అధి కారులు సమన్వయంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు.

కార్యక్రమంలో ఉప సర్పంచ్ తక్కురి శేఖర్, జీపీఓ సుమన్, పంచాయతీ కార్యదర్శి సౌందర్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోనగిరి భాస్కర్, గ్రామ శాఖ అధ్యక్షు డు డాక్టర్ నరేష్, కాంగ్రెస్ నాయకులు రవీందర్, అడ్వకేట్ సుంకరి విజయ్, సాధుల్లా, శేఖర్, ఆంజనేయులు, రాజేశ్వ ర్, శ్రీనివాస్, రేషన్ డీలర్లు లింగమూర్తి, శేఖర్‌తో పాటు లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



అశ్వారావుపేటలో జూనియర్ అండర్20 కబడ్డీ పోటీలు పోస్టర్ విడుదల...

- **జిల్లా స్థాయి కబడ్డీ క్రీడాకారులకు వేదికగా అశ్వారావుపేట.. ఎమ్మెల్యే జారె. ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహణ....**

అశ్వారావుపేట:సెప్టెంబర్25(డిడి 9 వార్త)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ అండర్20 బాలికల కబడ్డీ పోటీల నిర్వహణకు ఏర్పాట్లు జరుగు తున్నాయి. అశ్వారావుపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సహకారంతో ఈ క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు నిర్వాహకు లు ప్రకటించారు.

అక్టోబర్ 10వ తేదీ నుంచి అక్టోబర్ 12వ తేదీ వరకు మూడు రోజుల పాటు పోటీలు నిర్వహిం చనున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో ని కబడ్డీ క్రీడాకారులకు తమ ప్రతిభను ప్రదర్శిం చేందుకు ఈ పోటీలు వేదిక కానున్నాయి.

క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యం

గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో క్రీడా ప్రతిభకు కొదవలేదని, సరైన ప్రోత్సాహం లభిస్తే యువ క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించగ లరనే ఉద్దేశంతో పోటీలను నిర్వహిస్తున్నట్లు ని ర్వాహకులు తెలిపారు. ముఖ్యంగా యువతలో క్రీడలపై ఆసక్తిని పెంపొందించడం, శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తిని పెంచడం వంటి అంశాలకు కబడ్డీ పోటీలు దో హదపడతాయని పేర్కొన్నారు.



అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ట్లు పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేరు, అసోసియేషన్‌కు సంబంధించిన ఇతర బాధ్యతల్లో ఉన్న కసాని వీరేష్ ముదిరాజ్ (టీ.జీ. కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు), మహేందర్ రెడ్డి (టీ.జీ. కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి), కే. స్వాతి ముత్యం (జనరల్ సెక్రటరీ), కురకుల నరేష్ (ట్రెజరర్)

కబడ్డీపై యువతలో ఆసక్తి పెంచేందుకు..

కబడ్డీ తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో విస్తృత ఆదరణ ఉన్న క్రీడల్లో ఒకటిగా కొనసాగుతోంది. యువతకు క్రీడా అవకాశాలను అందించడం





తో పాటు ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి భవిష్యత్‌లో మెరుగైన అవకాశా లు కల్పించేందుకు జిల్లా స్థాయి పోటీలు ఉప యోగపడతాయని క్రీడా సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు.

అండర్20 విభాగంలో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకునేందుకు సిద్ధమవుతున్నారు. పోటీల ని ర్వహణకు సంబంధించి క్రీడాకారులు, కోచ్‌లు, నిర్వాహకులు అవసరమైన ఏర్పాట్లపై దృష్టి సారిస్తున్నారు. 10 నుంచి 12 వరకు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

షెడ్యూల్ ప్రకారం 10102026 నుంచి 12 102026 వరకు పోటీలు కొనసాగనున్నాయి. పోటీలకు సంబంధించిన పూర్తి వివరాలు, పాల్గొనే జట్లు, మ్యాచ్‌ల షెడ్యూల్ తదితర వి వరాలను నిర్వాహకులు వెల్లడించాల్సి ఉంది. క్రీడా పోటీలను విజయవంతం చేసేందుకు కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడాభిమాను లు, స్థానికులు సహకరించాలని నిర్వాహకులు కోరుతున్నారు. పోటీల ద్వారా భద్రాద్రి కొత్తగూ డెం జిల్లాలోని యువ కబడ్డీ ప్రతిభ వెలుగులోకి రావడంతో పాటు, భవిష్యత్‌లో రాష్ట్ర స్థాయిలో జిల్లా క్రీడాకారులు రాణించేందుకు మరిన్ని అవకాశాలు ఏర్పడతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకపల్లి వీరభద్రం, మండల అధ్యక్షుడు చిన్నంశెట్టి సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు, తుమ్మ రాంబాబు, కోలా లక్ష్మీ నారాయణ, సర్పంచ్ కొరష రాజేష్, సత్తిబాబు, వెలుపుల సత్యనారాయణ తదితరులు పాల్గొ న్నారు.

గుండ్లవాగు ప్రాజెక్టుపై.. కడగండ్లేనా..?!

- **పనులు పూర్తయినా నాసిరకం తూము.. కొట్టుకుపోయిన మత్తడి..!**
- **కాంట్రాక్టర్ నిర్లక్ష్యంపై ఆరోపణలు**
- **అధికారుల పర్యవేక్షణ ఏది..?**
- **తూము లీకేజీలతో ప్రాజెక్టు నీరు వృథా.. రైతుల సాగుకు తప్పని ఇబ్బందులు**
- **ప్రాజెక్టు లక్ష్యం నెరవేరితే వేలాది ఎకరాలకు సాగునీరు.. ఆరు గ్రామాల అభివృద్ధికి బాటలు**
- **మంత్రి సీతక్క చొరవ చూపితే గుండ్లవాగుకు మళ్లీ మహర్దశ.. రైతుల ఆశలు**

ఏటూరునాగారం క్రైం, డి డి 9 వార్త, సెప్టెంబర్ 24:

రైతుల పొలాలకు సాగునీరు అందించి పంట పొలాలను సస్యశ్యామలం చేయాలనే లక్ష్యంతో పస్రా సమీపంలో నిర్మించిన గుండ్లవాగు ప్రాజె క్టు ప్రస్తుతం రైతులకు వరంగా మారాల్సింది పోయి కడగండ్లను మిగులుస్తోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.కోట్ల రూపాయలు ఖర్చు చేసినా ప్రాజెక్టులో కీలకమైన పనులు నాసిరకం గా ఉండటం,తూము లీకేజీలు,మత్తడి దెబ్బతిన డం వంటి సమస్యలు రైతులను ఆందోళనకు గు రిచేస్తున్నాయి.ప్రాజెక్టు నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టర్ పనులను పూర్తిస్థాయిలో,నాణ్యతతో చేపట్టకుండా వదిలేశారన్న ఆరోపణలు వినిపి స్తున్నాయి. మరోవైపు సంబంధిత అధికారులు పనుల నాణ్యతను పర్యవేక్షించడంలో విఫలమ య్యారనే విమర్శలు కూడా ఉన్నాయి. ప్రాజెక్టు నీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోలేని పరిస్థితి నెలకొనడంతో రైతుల ఆశలు ఆవిరవు తున్నాయని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రాజెక్టు లక్ష్యం నెరవేరితే.. వేల ఎకరాలకు సాగునీరు..!

గుండ్లవాగు ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అందుబా టులోకి వస్తే ఎడమ, కుడి కాలువల పరిధిలోని భూములకు సాగునీరు అందే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు.సుమారు 2,500 ఎకరాల భూములు సాగులోకి రావడంతో పాటు మరో 500 ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.లక్ష్మీపు రం, కర్లపల్లి,మొద్దులగూడెం,పస్రా, గుండ్లవాగు ఓడ్డు ప్రాంతాలతో పాటు పరిసర గ్రామాల్లోని రైతులకు ఈ ప్రాజెక్టు ఎంతో కీలకమని అంటు న్నారు.పస్రా పరిధిలోని లక్ష్మీపురం,మొద్దుల గూడెం,కర్లపల్లి, కరెస్ట్ సబ్‌స్టేషన్ ఏరియా,గుం డ్లవాగు ఓడ్డు వెంబడి ఉన్న భూములకు నీరు అందితే పరిసాగుతో పాటు ఇతర పంటలకు కూడా ఊతం లభిస్తుందని చెబుతున్న రైతులు. ప్రాజెక్టు పూర్తిస్థాయిలో పనిచేస్తే రైతుల సాగు కష్టాలు తీరడమే కాకుండా పాడి, పంటలతో గ్రామీణ ప్రాంతాల ఆర్థిక పరిస్థితి మెరుగుపడే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

నాణ్యతలేని పనులపై ఆరోపణలు..

కోట్ల నిధుల ఖర్చు ఎక్కడికి..?

గుండ్లవాగు ప్రాజెక్టు నిర్మాణ సమయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించలేదని స్థానికుల నుంచి ఆరోపణలు ఉన్నాయి.గతంలో కట్ట దె బ్బతినడంతో భారీ నష్టం వాటిల్లిందని, ప్రాజెక్టు నిర్మాణానికి సుమారు రూ.6.50 కోట్ల మేర నిధులు ఖర్చు చేసినట్లు స్థానికులు చెబుతున్నా రు.అనంతరం దెబ్బతిన్న ఆనకట్టను పునరుద్ధ రించేందుకు 2014లో మరోసారి సుమారు రూ.6 కోట్ల నిధులు మంజూరయ్యాయని వారు పేర్కొంటున్నారు. ఆ నిధులతో ఇరిగేషన్ అధి కారులు పనులు చేపట్టగా, అదే కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించారనే ఆరోపణలు కూడా అప్పట్లో వినిపించాయని స్థానికుల వాదన. రెండో దఫా పనులతో కొంత మేర ప్రాజెక్టులో నీరు నిలవడంతో రైతుల్లో మళ్లీ ఆశలు చిగు రించాయి. అయితే ప్రస్తుతం తూము లీకేజీలు, మత్తడి దెబ్బతినడం వంటి సమస్యలు ఎదురవ డంతో ప్రాజెక్టు భవిష్యత్తుపై రైతుల్లో ఆందోళన నెలకొంది.

తూము లీకేజీతో నీళ్లన్నీ వృథా..!

ప్రస్తుతం గుండ్లవాగు ప్రాజెక్టులోకి చేరుతున్న నీటిలో కొంత భాగం తూము లీకేజీ ద్వారా వృథాగా పోతుందని రైతులు వాపోతున్నారు. ప్రాజెక్టులో నీరు నిల్వ ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో కాలువలకు చేరకపోవడంతో సాగు భూములకు ఆశించిన స్థాయిలో నీరు అందడం లేదని చెబు తున్నారు.మరోవైపు నాణ్యతా లోపాలతో మత్తడి దెబ్బతినడం ప్రాజెక్టుకు మరింత సమస్యగా మారిందని రైతులు పేర్కొంటున్నారు.తూము లీకేజీ, మత్తడి పరిస్థితిని వెంటనే పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

అరకొర నీటితోనే రైతుల సాగు..

అయినా నీరు వృథానే..!


ప్రాజెక్టు నుంచి అరకొరగా వస్తున్న నీటితో కొంతమంది రైతులు తమ పొలాల్లో వరి సాగు చేపట్టారు.ఒక ప్రాంతంలో సుమారు 150 ఎకరాలు, మరో ప్రాంతంలో 50 ఎకరాలు, ఇం కొకచోట సుమారు 200 ఎకరాల్లో వరి సాగు చేసినట్లు చెబుతున్న రైతులు.ఇంత భూమిలో పంటలు సాగు చేసినప్పటికీ ప్రాజెక్టులోని నీరు తూము లీకేజీల ద్వారా వృథాగా పోతుం డటంతో పంటలకు పూర్తిస్థాయిలో నీరందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పె ట్టుబడులు పెట్టి పంటలు సాగు చేసిన తర్వాత నీటి కొరత ఏర్పడితే తమ పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు.


అధికారుల పర్యవేక్షణ ఎక్కడ..?

కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన ప్రాజెక్టు పరిస్థితి ఇలా తయారైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ఎందుకు పట్టిం చుకోవడం లేదని పలువురు రైతులు ప్రశ్నిస్తు న్నారు.తూము లీకేజీలు, దెబ్బతిన్న మత్తడి, కాలువల పరిస్థితిని పరిశీలించి తక్షణమే మర మ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.ప్రాజెక్టు నిర్మాణ పనుల నాణ్యత,గతంలో ఖర్చు చేసిన ని ధులు,ప్రస్తుతం ఉన్న మరమ్మతుల అవసరాలపై సమగ్రంగా పరిశీలన జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

మంత్రి సీతక్క చొరవ చూపాలి....

గుండ్లవాగు ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని పరిసర గ్రామాల రైతులు కోరుతున్నారు.మంత్రి సీతక్క చొరవ తీసుకుని సంబంధిత అధికారు లతో సమీక్ష నిర్వహించి,ప్రాజెక్టు మరమ్మతు లకు అవసరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రాజెక్టు లక్ష్యం పూర్తిస్థాయిలో నెర వేరితే వేలాది ఎకరాల భూములకు సాగునీరు అందడమే కాకుండా పరిసర గ్రామాల్లో వ్యవసాయం,పాడిపరిశ్రమ అభివృద్ధి చెందే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు.కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన ప్రాజెక్టు రైతులకు ఉపయోగపడేలా తూము, మత్తడి,కా లువల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.






రోడ్డు ప్రమాద బాధితులను సీతక్క పరామర్శ..!!

- **క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం**
- **ములుగు ఆసుపత్రికి గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్ చేరుకొని**
- **గాయపడిన వారిని ఎంజీఎంకు తరలింపు..**
- **వైద్యులను అప్రమత్తం చేసిన మంత్రి**
- **కొండపర్తి వద్ద బస్సు–బొలెరో ఢీ.. పలువురికి తీవ్ర గాయాలు**

ఏటూరునాగారం క్రైం, డి డి 9 వార్త, సెప్టెంబర్ 25


ములుగు జిల్లా తాడ్వాయి మండలం కొండప ర్తి సమీపంలో శుక్రవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం తీవ్ర కలకలం రేపింది.తాడ్వాయి-పస్రా మార్గంలో బస్సు,బొలెరో వాహనం ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో పలువురు గాయపడ్డారు.ప్రమాద సమాచారం అందుకు న్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలిం చేందుకు సహాయక చర్యలు చేపట్టారు.తాజా



వార్తా కథనాల ప్రకారం 15 మందికి పైగా గాయపడగా,తీవ్రంగా గాయపడిన కొందరిని మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.

ప్రమాదం తెలియగానే స్పందించిన సీతక్క...

ప్రమాద విషయం తెలుసుకున్న మంత్రి సీతక్క వెంటనే స్పందించినట్లు సమాచారం.క్షతగా త్రులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని సంబంధిత వైద్యులను అప్రమత్తం చేసినట్లు తెలిసింది.ములుగు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుల పరిస్థితిని తెలుసుకునేం దుకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచం దర్‌ను ఆసుపత్రికి పంపినట్లు సమాచారం. అదేవిధంగా వరంగల్ వైద్యులతో కూడా మంత్రి ఫోన్‌లో మాట్లాడి,తీవ్రంగా గాయపడిన



వారికి అవసరమైన వైద్య సేవలు అందించాల ని సూచించారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకుంటున్నట్లు సమాచారం.

కొండపర్తి వద్ద ఘోర ప్రమాదం...

తాడ్వాయి-పస్రా మధ్య కొండపర్తి స్టేజీ సమీపంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. వరంగల్ వైపు నుంచి వస్తున్న బస్సును,ఎదు రుగా వచ్చిన బొలెరో వాహనం ఢీకొన్నట్లు ప్రా థమిక సమాచారం. బొలెరోలో ప్రయాణిస్తున్న పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని 108 అంబులెన్స్‌ల ద్వారా ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

తాడ్వాయి పోలీసులు.. సకాలంలో స్పందన..

సమాచారం అందుకున్న వెంటనే తాడ్వాయి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.గాయపడిన వారిని వాహనాల నుంచి బయటకు తీసి ఆసు పత్రికి తరలించడంలో సహకరించారు.ప్రమా దంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వారు తెలిపారు.

మూడుచెక్కలపల్లి వాసి మృతి.. విషాదం

ఈ ప్రమాదంలో మూడుచెక్కలపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మృతి చెందినట్లు స్థానికంగా సమాచారం. చికిత్స పొందుతూ మృతి చెంది నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.దీంతో మూ డుచెక్కలపల్లి గ్రామంలో విషాదఛాయలు అలు ముకున్నాయి. గాయపడిన వారిలో పలువురి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు.

బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష....

ప్రమాదంలో గాయపడిన వారందరికీ మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సహకారం అందించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిసింది.ప్రమాద ఘటనపై పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో వెల్లడికావాల్సి ఉంది.





విద్యార్థుల సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ

- **విద్యార్థుల కోసం సొంత ఖర్చుతో షూస్.. కుట్టు మిషన్ ఏర్పాటు**

నిజామాబాద్, సెప్టెంబర్ 25 (డీడీ 9 వార్త):

కమ్మర్ పల్లి మండలం కోన సముందర్ గ్రామంలోని కోన సముందర్ మండల పరిషత్ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యాల కోసం ప్రత్యేక చర్యలు చేపట్టారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి. రాజేశ్వర్ తన సొంత ఖర్చుతో 32 మంది విద్యార్థులకు షూస్ అందించగా, ప్రభుత్వం అందించిన ఏకరూప దుస్తుల్లో మార్పులు, చేర్పులు, మరమ్మతులు చేసేందుకు పాఠశాలలోనే కుట్టు మిషన్‌ను ఏర్పాటు చేశారు.

గ్రామ సర్పంచ్ బెజ్జారపు రాకేష్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు షూస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రాజేశ్వర్ మాట్లాడుతూ కొంతమంది విద్యార్థులకు షూస్ అందకపోవడంతో వారు నిరాశ చెందారని, దీనిని గుర్తించి తన సొంత ఖర్చుతో 32 మంది విద్యార్థులకు షూస్ అందించినట్లు తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకుని పాఠశాలకు, గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

గ్రామ సమైక్య సీసీ రవి మాట్లాడుతూ విద్యార్థులకు యూనిఫాం చిన్నగా లేదా పెద్దగా ఉన్నా, దుస్తులు చినిగిపోయినా పాఠశాలలోనే వెంటనే సరిచేసి అందజేస్తామని తెలిపారు. మహిళా సమైక్య సంఘం ఆధ్వర్యంలో కుట్టు మిషన్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి ప్రధానోపాధ్యాయుడు, మహిళా సమైక్య సంఘం తీసుకున్న చొరవ అభినందనీయమని గ్రామస్తులు, తల్లిదండ్రులు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ బెజ్జారపు రాకేష్, ప్రధానోపాధ్యాయుడు పి. రాజేశ్వర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నస్రిన్ బేగం, ఐకేపీ సీసీ రవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



టూవూంబా మేయర్‌తో ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి భేటీ

నిజామాబాద్, సెప్టెంబర్ 25 (డీడీ 9 వార్త):



ఆస్ట్రేలియాలోని ప్రముఖ అంతర్గత నగరాల్లో ఒకటైన టూవూంబా రీజినల్ కౌన్సిల్ మేయర్ క్ర్. జెఫ్ మెక్‌డొనాల్డ్‌ను శుక్రవారం ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్ర రావు కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ, టూవూంబా ప్రాంతాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసే అంశాలపై సానుకూలంగా చర్చించారు.

వ్యాపారం, వాణిజ్యం, పెట్టుబడులు, విద్య, వ్యవసాయం, సాంస్కృతిక రంగాల్లో ఇరు ప్రాంతాల మధ్య పరస్పర సహకారానికి ఉన్న అవకాశాలపై చర్చ సాగింది. ముఖ్యంగా ఆయా రంగాల్లో అనుభవాలు, అవకాశాలను పరస్పరం పంచుకోవడం ద్వారా భవిష్యత్తులో మరిన్ని సహకార కార్యక్రమాలకు మార్గం సుగమం చేయడంపై దృష్టి సారించారు.

తెలంగాణ, టూవూంబా ప్రాంతాల మధ్య బలమైన అనుబంధాన్ని ఏర్పరచడంతో పాటు, ఇరు ప్రాంతాలకు ప్రయోజనం చేకూరే విధంగా ఈ చర్చలను భవిష్యత్తులో అర్థవంతమైన అవకాశాలుగా మార్చాలని రాకేష్ రెడ్డి, ఎన్. రామచంద్ర రావు ఆకాంక్షించారు. ఈ భేటీ ఇరు ప్రాంతాల మధ్య పరస్పర సంబంధాలు, సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.



ఘనంగా గణేష్ నిమజ్జన వేడుకలు

ఆదిలాబాద్ జిల్లా: సోనాల మండలం: సెప్టెంబర్ 25: (డిడి 9 వార్త న్యూస్):

స్థానిక సోనాల మండలంలోని దేవుల నాయక్ తండా లో ఘనంగా గణేష్ నిమజ్జనం జరుపుకున్నారు

ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు గ్రామ యువకులు నాయకులు పాల్గొన్నారు రాథోడ్ నిల బయ్ జాలి బయి కళావతి విమల ప్రమీల కావశాల అర్చన వనిత సునీత ప్రతిమ శ్రీ సేవాదాస్ యూత్



61 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు

నిజామాబాద్, సెప్టెంబర్ 25,(డీడీ వార్త)

కమ్మర్ పల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 61 మంది లబ్ధిదారులకు రూ.16,31,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. కమ్మర్ పల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోనగిరి భాస్కర్ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులకు చెక్కులను అందజేశారు.

ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ పేద ప్రజలు ఆసుపత్రుల్లో చికిత్స పొందిన సమయంలో అయ్యే వైద్య ఖర్చులకు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం ఉపయోగపడుతుందన్నారు. ముత్యాల సునీల్ సహకారంతో లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు చేయించగా, ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి చెక్కులు మంజూరయ్యాయని తెలిపారు. లబ్ధిదారుల తరఫున సీఎం రేవంత్ రెడ్డికి, ముత్యాల సునీల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలేపు నర్సయ్య, జిల్లా కార్యదర్శి మురళి, జైడి శ్రీనివాస్, హాసకొత్తూరు సర్పంచ్ నలిమేలా గంగారెడ్డి, నాగాపూర్ సర్పంచ్ అశోక్, ఉపసర్పంచ్ మనోహర్, మండల నాయకులు తక్కూరి శేఖర్, బుచ్చి మల్లయ్య, రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


వైభవంగా ఇందూరు వినాయకుడి శోభాయాత్ర

- **దుబ్బ చౌరస్తా నుంచి వినాయకుల బావి వరకు భక్తుల సందడి**

నిజామాబాద్, సెప్టెంబర్ 25 (డీడీ 9 వార్త):

భక్తుల వినాయక నామస్మరణలు, భక్తిగీతాలు, ఎడ్ల బండ్ల సందడి నడుమ ఇందూరు వినాయకుడి శోభాయాత్ర శుక్రవారం వైభవంగా కొనసాగింది. నగరంలోని దుబ్బ చౌరస్తా నుంచి ప్రారంభమైన రథయాత్ర నగరంలోని ప్రధాన వీధుల మీదుగా సాగి వినాయకుల బావి వరకు చేరుకుంది. అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా దుబ్బ చౌరస్తా వద్ద జెండా ఊపి రథయాత్రను ప్రారంభించి, అనంతరం రథం వెంట వినాయకుల బావి వరకు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తర్వాత ఇందూరులో నిర్వహించే వినాయకుడి శోభాయాత్రకు ప్రత్యేక గుర్తింపు, ఘనమైన చరిత్ర ఉందన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో ప్రజల్లో ఐక్యతను పెంపొందించేందుకు బాలగంగాధర్ తిలక్ ఇచ్చిన పిలుపుతో ఇందూరులోనూ వినాయకుడి రథయాత్ర ప్రారంభమైనట్లు గుర్తు చేశారు. వందేళ్లుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయం నేటికీ భక్తిశ్రద్ధలతో కొనసాగుతుండటం సంతోషకరమన్నారు. 21 జతల ఎడ్లతో నిర్వహించిన రథయాత్ర నగరంలోని ప్రధాన వీధుల మీదుగా సాగడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు. యువత భక్తిమార్గంలో ఉత్సవాలను నిర్వహిస్తూ సంప్రదాయాలను కొనసాగించడం అభినందనీయమని తెలిపారు. ఇందూరు యువత ఉత్సవాల నిర్వహణలో చూపుతున్న చొరవ ప్రశంసనీయమన్నారు. శోభాయాత్ర సందర్భంగా నగరంలోని పలు కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తులకు సహకారం అందించడం అభినందనీయమన్నారు. భక్తి, ఐక్యత, సేవాభావంతో వినాయక ఉత్సవాలను నిర్వహించడం ద్వారా సమాజంలో సానుకూల వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్లు, నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





కోలాటాల నడుమ ముత్యాల పోచమ్మ గణేశ్‌కు వీడ్కోలు

నిజామాబాద్, సెప్టెంబర్ 25 (డీడీ 9 వార్త):

సంప్రదాయానికి పెద్దపీట వేస్తూ, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ కమ్మర్ పల్లి మండలం బషీరాబాద్ గ్రామంలో ముత్యాల పోచమ్మ గణేశ్ నిమజ్జన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలో చాలా వరకు మట్టి గణపతులను ప్రతిష్ఠించడంతో పాటు డీజేలకు దూరంగా కోలాటాలు, భక్తి గీతాల మధ్య నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించారు. పర్యావరణహిత గణేశ్ విగ్రహాల ఏర్పాటుపై నిజామాబాద్ జిల్లా సీపీ అభినందనలు కూడా పొందారు. నిమజ్జన కార్యక్రమం సందర్భంగా కమ్మర్ పల్లి ఎస్ఐ సతీష్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

ముత్యాల పోచమ్మ గణేశ్ మండపం ఆధ్వర్యంలో నిర్వహించిన నిమజ్జన కార్యక్రమంలో మహిళలు మంగళహారతులతో గణనాథునికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కోలాటాలు, భక్తి గీతాల మధ్య గణేశ్ విగ్రహాన్ని నిమజ్జనానికి తరలించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథునికి ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ముత్యాల పోచమ్మ సంఘం అధ్యక్షుడు ఆకుల అంజన్న,సభ్యులు తిరుపతి,నెల్లరమేశ్,సక్కరాం నారాయణ, బట్టు నరేందర్, గంగారెడ్డి సత్యానంద్‌తో పాటు గణేశ్ మండలి సభ్యులు పాల్గొన్నారు.





గణేష్ మండపాలను సందర్శించిన బోథ్ సిఐ

అదిలాబాద్ జిల్లా: సోనాల మండలం: సెప్టెంబర్ 25: (డిడి 9 వార్త న్యూస్):

ఈరోజు సోనాల మండల కేంద్రంలోనీ పలు వినాయక మండపాలను దర్శించుకున్న బోథ్ సిఐ గురు స్వామి . ఈ సందర్భంగా ఆయాన మాట్లాడుతూ మత్తు పానీయాలు తీసుకోకూడదు, డిజె సౌండ్స్ తక్కువగా ఉండేలా ప్రజలకు సౌండ్స్ తో ఇబ్బంది కలగకుండా చూసుకోవాలి అన్నారు అలాగే ఎలాంటి గొడవలు జరగకుండా నిమజ్జన సమయంలో కూడా గణనాథుని నిమజ్జనం చేసే సమయంలో యువకులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో బోథ్ సిఐ పాల్గొన్నారు మండపాల నిర్వాహకులు వారిని శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సోనాల సర్పంచ్ బిందుజ సుధీర్ రెడ్డి, ఇర్ల అభిలాష్, శ్రీకాంత్ ,హరీష్, మృణాళ్, పంచాక్షరి , చిన్నయ్య, యువకులు ఉన్నారు.

క్షేత్ర స్థాయిలో చేయూత పెన్షన్ల సర్వే

అదిలాబాద్ జిల్లా: బోథ్ మండలం: సెప్టెంబర్ 25: (డిడి 9 వార్త న్యూస్):

ఈరోజు బోథ్ మండలంలోని కరత్వాడ గ్రామపంచాయతీ లో కొత్తకరత్వాడ జీడిపల్లె గ్రామాలలో సూపర్డెంట్ రాజేశ్వర్ లబ్ధి దారుల చేయూత పెన్షన్లు క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధికారులు తదితరులు పాల్గొన్నారు



గణేష్ మండలి వద్ద ముస్లిం సోదరుల సందర్శన

ఆదిలాబాద్ జిల్లా: సోనాల మండలం: సెప్టెంబర్ 25: (డిడి 9 వార్త న్యూస్):

సోనాల: గణేష్ ఉత్సవాల్లో భాగంగా సోనాల మండల కేంద్రంలోని వివేకానంద గణేష్ మండలి వద్దకు ముస్లిం సోదరులు విచ్చేశారు.

ఈ సందర్భంగా గణనాథుని దర్శించుకుని, ఉత్సవ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండలి సభ్యులతో కలిసి కొద్దిసేపు ముచ్చటించారు.

ఈ సందర్భంగా మతాలు వేరైనా మనమంతా భారతీయులమే, సోదరభావం మరియు పరస్పర గౌరవంతో కలిసి జీవించడమే మన సంప్రదాయం అని వారు పేర్కొన్నారు. గణేష్ ఉత్సవాల్లో ముస్లిం సోదరులు పాల్గొనడం ద్వారా సోనాలలో నెలకొన్న మత సామరస్యం, ఐక్యత, సోదరభావం మరోసారి చాటిచెప్పినట్లయింది. ఈ కార్యక్రమంలో సుధీర్ రెడ్డి, ఇర్ల అభిలాష్, మృణాళ్, గణేష్ మండలి సభ్యులు, యువకులు, స్థానికులు పాల్గొన్నారు.

శిశు మందిర్లో సంపూర్ణ సామూహిక వందేమాతరం గేయాలాపన

ఆదిలాబాద్ జిల్లా: బోథ్ మండలం: సెప్టెంబర్ 25:(డిడి 9 వార్త న్యూస్):

నమామి భారత్ వందేమాతరం 150 జయంతి సందర్భంగా శ్రీ సరస్వతి విద్యాపీఠం వారి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా అన్ని శిశుమందిరాలలో ఒకేసారి ఈరోజు ఉదయం 11 గంటలకు కోటి గళాలతో వందేమాతరం గేయాలపన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బోథ్ పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సామూహిక సంపూర్ణ వందేమాతరం గేయాలపన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పోషకులు పాల్గొన్నారు





ఎంబీబీఎస్ విద్యార్థినికి రూ.50 వేల సాయం

నిజామాబాద్, సెప్టెంబర్ 25 (డీడీ 9 వార్త):

కామారెడ్డి జిల్లా బిచ్కుందకు చెందిన కుమ్మరి ప్రణతి ఖమ్మంలోని మమత మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో వైద్య విద్యను కొనసాగించేందుకు హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ అధ్వర్యంలో రూ.50 వేల ఆర్థిక సహాయం అందించారు. అదనపు కలెక్టర్ వి. భుజంగ రావు, తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు ఎల్. రామన్ రెడ్డి కలిసి రూ.50 వేల చెక్కును ప్రణతికి అందజేశారు. బిచ్కుంద తహసీల్దార్ వేణుగోపాల్ సూచనతో ఈ సహాయం అందించినట్లు తెలిపారు. ప్రణతి వైద్య విద్యను విజయవంతంగా పూర్తి చేసి భవిష్యత్తులో సమాజానికి సేవ చేయాలని వారు ఆకాంక్షించారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం కాకుండా అవసరమైన సమయంలో అండగా నిలవడం ఫౌండేషన్ లక్ష్యమని ఎల్. రామన్ రెడ్డి తెలిపారు. విద్య, వైద్యం, సామాజిక సేవా రంగాల్లో సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని పేర్కొన్నారు.



ఘనంగా గణనాథుడి వద్ద కుంకుమార్చన

అదిలాబాద్ జిల్లా: సోనాల మండలం: సెప్టెంబర్ 25: (డిడి 9 వార్త న్యూస్):


ఈరోజు సోనాల మండలంలోని పలు వినాయకుల నిమజ్జన కార్యక్రమం సందర్భంగా యువశక్తి గణేష్ మండలి వద్ద కుంకుమార్చన గాజులు వేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు అలాగే వివేకానంద గణేష్ మండలి వద్ద గోండి సాంప్రదాయ ముత్యాలతో ప్రత్యేకమైన వేషధారణతో నృత్యాలతో ప్రజలను అబ్బురపరిచారు ఓం సేన గణేష్ సోనాలలోని గ్రామ ఊరు మీది గణేష్ మండలి వద్ద కోలాట పాటలు ముత్యాలతో ఆనందోత్సవాలతో సోనాల గ్రామంలో ఘనంగా గణనాథుల నిమజ్జనోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు చుట్టుపక్కల గ్రామస్తులు మధ్యన డీజే చెప్పులు ఘనంగా నిర్వహించారు



అంతర్జాలంలో అంతరాయం ఆసరా పెన్షన్ దారుల అవస్థలు

అదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం (DD9వార్త) సెప్టెంబర్ 25

తలమడుగు మండలంలోని పలు గ్రామాలలో. శుక్రవారం ఉదయం 8 గంటల నుండి అంతర్జాలంలో అవస్థలతో ఆసరా పెన్షన్ పొందె వృద్దులు. ఒంటరి మహిళలు. వికలాంగులు. తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు పెన్షన్ వస్తుంది అన్న సమాచారంతో ఉదయం ఎనిమిది గంటలకే పోస్ట్ ఆఫీస్ కు చేరుకున్నమన్నారు. తిండి నీళ్లు లేక అవస్థలు పడుతున్నామని. అధికారులు తగు చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జరి గ్రామంలో ఉన్న బీపీఎం మల్లేష్ ని డి డి 9 వార్త న్యూస్ సంప్రదించగా. అంతర్జాలంలో. అంతరాయం ఉన్న మాట వాస్తవమే. పై అధికారులకు సమస్య చేరవేశాను. సమస్య పరిష్కారం ఆయన వెంటనే పెన్షన్ డబ్బులు లబ్ధిదారులకు అందజేస్తానని బిపిఎం మల్లేష్ తెలిపారు



విజయవంతమైన చికిత్సతో విద్యార్థిని డిశ్చార్జి

నిజామాబాద్, సెప్టెంబర్ 25 (డీడీ 9 వార్త):

తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల దోమకొండలో 9వ తరగతి చదువుతున్న హేమచంద్రికకు తలకు గాయం కావడంతో తొలుత కామారెడ్డిలో ప్రాథమిక చికిత్స అందించారు. గాయం తీవ్రత ఎక్కువగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్‌లోని వెల్‌నెస్ హాస్పిటల్‌కు తరలించారు. ఈ నెల 19న ఆసుపత్రిలో చేర్పించిన హేమచంద్రికకు వైద్యులు శస్త్రచికిత్స నిర్వహించగా, అది విజయవంతమైంది. అనంతరం ఆరోగ్యం మెరుగుపడటంతో సెప్టెంబర్ 25న ఆసుపత్రి నుంచి డిశ్చార్జి చేశారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి ప్రత్యేక చొరవతో పాటు రెండు జిల్లాల కలెక్టర్ల సహకారంతో విద్యార్థినికి పూర్తిగా ఉచితంగా చికిత్స అందించినట్లు జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి రాజశ్రీ తెలిపారు. చికిత్స అనంతరం విద్యార్థినిని ఆమె స్వగ్రామమైన కాళోజీవాడి, తాడ్వాయి మండలం, కామారెడ్డి జిల్లాకు పంపించినట్లు తెలిపారు.





గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై సీపీ ప్రత్యేక నిఘా

నిజామాబాద్, సెప్టెంబర్ 25 (డీడీ 9 వార్త):

గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ చేపట్టిన భద్రతా ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య శుక్రవారం పర్యవేక్షించారు. దుబ్బ ప్రాంతం నుంచి ప్రారంభమైన సార్వజనిక్ గణేష్ రథం వద్ద, వినాయకుల బావి వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి ట్రాఫిక్ నియంత్రణ, ప్రత్యామ్నాయ మార్గాలు, ప్రధాన కూడళ్లలో పోలీసుల మోహరింపుపై అధికారులకు సూచనలు చేశారు. అనంతరం నందిపేట్ మండలం ఉమ్మెడ బ్రిడ్జి వద్ద గోదావరి నదిలో భారీ గణేష్ విగ్రహాల నిమజ్జనానికి చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. భారీ విగ్రహాల నిమజ్జనం సమయంలో భక్తులు ప్రమాదకరంగా నీటిలోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పోలీసుల సూచనలు పాటించాలని కోరారు. నిమజ్జనం కోసం ఏర్పాటు చేసిన భారీ క్రేన్లు, వాహనాల రాకపోకలు, పార్కింగ్ ఏర్పాట్లను కూడా పరిశీలించారు. ఇదిలా ఉండగా కమాండ్ కంట్రోల్ హాల్ నుంచి నగరవ్యాప్తంగా ఏర్పాటు చేసిన సుమారు 200 సీసీ కెమెరాల ద్వారా నిమజ్జన మార్గాలు, ప్రధాన రహదారులు, ట్రాఫిక్ రద్దీ ప్రాంతాలు, నిమజ్జన కేంద్రాల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా అప్రమత్తంగా ఉండాలని సీపీ ఆదేశించారు. గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, భక్తులు పోలీస్ శాఖకు సహకరించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించుకోవాలని కోరారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ ఎన్. శుభం ప్రకాష్, సిటిసి ఏసీపీ రాజశేఖర్, ఆర్మూర్ రూరల్ సీఐ జాన్ రెడ్డి, నందిపేట్ ఎస్సై ఎన్. వినయ్ తదితరులు పాల్గొన్నారు.






వినాయకుడికి ఘనంగా వీడ్కోలు.. శోభాయాత్రలో రమణ్ రెడ్డి

నిజామాబాద్, సెప్టెంబర్ 25 (డీడీ 9 వార్త):

వినాయక నిమజ్జనం సందర్భంగా నిజామాబాద్ ఐడీఓసీలో నిర్వహించిన గణేష్ శోభాయాత్రలో టీఆర్ఈఎస్ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్. రమణ్ రెడ్డి పాల్గొన్నారు. 11 రోజుల పాటు విఘ్నేశ్వరుడిని కులమతాలకు అతీతంగా భక్తిశ్రద్ధలతో పూజించిన అనంతరం అదే భక్తిభావంతో నిమజ్జన శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమణ్ రెడ్డి మాట్లాడుతూ గణనాథుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఎల్లవేళలా ఉండాలని, ప్రజల జీవితాల్లో సుఖశాంతులు, సౌభాగ్యం, ఐశ్వర్యం నిండాలని ఆకాంక్షించారు. నిమజ్జన శోభాయాత్రలో రెవెన్యూ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొని భక్తిశ్రద్ధలతో వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో డిచ్‌పల్లి తహసీల్దార్ సతీష్ రెడ్డి, నిజామాబాద్ తహసీల్దార్ శ్రీధర్, ప్రభు, కార్తీక్ రెడ్డి, శ్రీకాంత్ తదితర రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమం

అదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం (డిడి 9 వార్త) సెప్టెంబర్ 25


తలమడుగు మండలం దేవపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు బోథ్ mla అనిల్ జాదవ్ ఆదేశాల మేరకు. భూమి పూజ కార్యక్రమం నిర్వహించినట్లు బిఆర్ఎస్ బోథ్ అధికార ప్రతినిధి. మొట్టె కిరణ్ కుమార్ తెలిపారు.
అర్హత కలిగిన వారందరికీ MLA అనిల్ జాదవ్. సహకారంతో ఇండ్లు మంజూరు చేయిస్తామని ఎవరు అధైర్య పడకుండా ఉండాలని అన్నారు.ఏవైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే
తాము సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార మార్గం చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్. తోట వెంకటేష్ బి ఆర్ ఎస్ జిల్లా నాయకుడు దేవాపూర్ మాజీ సర్పంచ్. అబ్దుల్లా.ముల్కల రాజేశ్వర్. అభిరాం రెడ్డి. సుదర్శన్ రెడ్డి. రాంబాయి. పల్లవి. రామ్ కిషన్ బిఆర్ఎస్ కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



మతాలకు అతీతంగా లడ్డును కొనుగోలు చేసిన ముస్లిం యువకుడు

ఆదిలాబాద్ జిల్లా: సోనాల మండలం: సెప్టెంబర్ 25: (డిడి 9 వార్త న్యూస్):

సోనాల మండల కేంద్రంలో ఆసక్తికరమైన సంఘటన చోటుచేసుకుంది.వివేకానంద గణేష్ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డూ వేలంపాటలో షేక్ సద్దాం అనే వ్యక్తి పాల్గొని, రూ:22,500లకు గణేష్ లడ్డూను కైవసం చేసుకున్నారు.11 రోజుల పాటు పూజలు అందుకున్న ఈ లడ్డూను దక్కించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని షేక్ సద్దాం తెలిపారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన ఈ ఘటన స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా మారింది.
గణేష్ ఉత్సవాల్లో భక్తి, సోదరభావం, మత సామరస్యం చాటిచెప్పిన ఈ ఘటన అందరి దృష్టిని ఆకర్షించింది



భక్తిశ్రద్ధల మధ్య భీంగల్‌లో గణనాథుల నిమజ్జనం

నిజామాబాద్ , సెప్టెంబర్ 25 (డీడీ 9 వార్త):

గణేష్ నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా భీంగల్ పట్టణంలో శుక్రవారం గణనాథుల నిమజ్జన కార్యక్రమాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగాయి. పట్టణంలోని వివిధ వినాయక మండపాల నుంచి గణపతి విగ్రహాలను ఊరేగింపుగా కప్పులవాగు, రావన్నకుంటకు తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి గణనాథుడికి వీడ్కోలు పలికారు. కప్పులవాగు వద్ద జరిగిన నిమజ్జన కార్యక్రమంలో ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్, ఎమ్మార్వో కిరణ్ కుమార్, సీఐ సత్యనారాయణ గౌడ్, మున్సిపల్ కమిషనర్ గజానంద్, ఎస్ఐ హెచ్. తిరుపతి, మున్సిపల్ చైర్‌పర్సన్ బోదిరే నాగమణి స్వామి, కౌన్సిలర్లు నీలం రవి, జె.జె. నరసయ్య, బోదిరే నర్సయ్య, అనంతారావుతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది, గజ ఈతగాళ్లు పాల్గొన్నారు. రావన్నకుంటలోనూ పలు గణపతి విగ్రహాలను భక్తులు నిమజ్జనం చేశారు. శోభాయాత్రలో మహిళలు, యువత, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి గీతాలు, నినాదాలతో సందడి చేశారు. 'గణపతి బప్పా మోరియా' అంటూ నినాదాలు చేస్తూ గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా జరిగేలా పోలీసులు, అధికారులు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు.



సందడిగా సార్వజనిక్ గణేష్ నిమజ్జన శోభాయాత్ర

నిజామాబాద్, సెప్టెంబర్ 25 (డీడీ 9 వార్త):

వినాయక నిమజ్జనం సందర్భంగా నిజామాబాద్ దుబ్బ ప్రాంతంలోని సార్వజనిక్ గణేష్ మండలి వద్ద శుక్రవారం ప్రజాప్రతినిధులు, అధికారులు, మండలి ప్రతినిధులు, పుర ప్రముఖులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాసన మండలి సభ్యుడు బి. మహేష్ కుమార్ గౌడ్, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, నగర మేయర్ కూరగాయల ఉమారాణి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, అదనపు కలెక్టర్ వి. భుజంగరావు తదితరులు వినాయకుడికి పూజలు చేశారు. అనంతరం బాలగంగాధర్ తిలక్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సార్వజనిక్ గణేష్ మండలి అధ్యక్షుడు బంటు గణేష్ జెండా ఊపి నిమజ్జన శోభాయాత్ర రథాన్ని ప్రారంభించారు. అందంగా అలంకరించిన రథం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నిమజ్జనోత్సవాన్ని ప్రజలు ఆనందోత్సాహాలతో ప్రశాంతంగా నిర్వహించుకోవాలని అదనపు కలెక్టర్ భుజంగరావు కోరారు. నిమజ్జన శోభాయాత్రకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. యంచ, ఉమ్మెడతో పాటు ఇతర నిమజ్జన ప్రాంతాల్లో అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు. నిమజ్జన కార్యక్రమాల పర్యవేక్షణకు సెక్టోరల్ అధికారులను నియమించినట్లు చెప్పారు. నిమజ్జన ప్రదేశాల్లో ప్రమాదాలు జరగకుండా క్రేన్లు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచడంతో పాటు బారికేడ్లు, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. శోభాయాత్ర సందర్భంగా సుమారు రెండు వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సార్వజనిక్ గణేష్ మండలి ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.



మోహన్‌లాల్ చిత్రంలో ప్రియమణి

భాషలతో సంబంధం లేకుండా ప్రాధాన్యత కలిగిన పాత్రల్ని ఎంచుకుంటూ వైవిధ్యమైన చిత్రాలతో ప్రేక్షకుల్ని అలరిస్తుంది నటి ప్రియమణి. ఇటీవలే 'జన నాయగన్', 'జి.డి.ఎన్' సినిమాలతో థియేటర్లలో సందడి చేశారు. గతేడాది క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్‌గా వచ్చిన 'ఆఫీసర్ ఆన్ డ్యూటీ' సినిమాతో బాక్సాఫీస్ వద్ద హిట్‌ని సొంతం చేసుకున్న ప్రియమణి.. ఇప్పుడు మరో మలయాళ చిత్రంలో అవకాశాన్ని అందిపుచ్చుకున్నట్లు తెలిపారు. అగ్ర కథానాయకుడు మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న సినిమా 'రామ్'. జీతూ జోసెఫ్ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమా చిత్రీకరణలో నటి ప్రియమణి భాగమైనట్లు ఇన్‌స్టా వేదికగా వెల్లడించారు. స్పై థ్రిల్లర్ జానర్‌లో ఈ సినిమాని రూపొందిస్తున్నట్లు సమాచారం.



ఇంట్లో సెలూన్, స్పా.. స్టార్ హీరోకు నోటీసులు..

బాలీవుడ్ హీరో అజయ్ దేవ్‌గణ్‌కు బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) అధికారులు నోటీసులు పంపారు. ఆయనకు చెందిన జుహు బంగ్లాలో జరుగుతోన్న నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని నోటీసు జారీ చేశారు. తన (Ajay Devgn) నివాసంలో సెలూన్, స్పాను ఏర్పాటు చేసుకుంటున్నారని.. దీనికి ఎలాంటి ముందస్తు అనుమతులు తీసుకోలేదని అధికారులు తెలిపారు. హౌసింగ్ సొసైటీ నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు బీఎంసీ వెల్లడించింది. వాణిజ్య ప్రయోజనాల కోసం ఈ స్థలాన్ని ఉపయోగించడానికి ఎలాంటి అనుమతులు జారీ చేయలేదని అధికారులు పేర్కొన్నారు. ఈ అంశంపై బీఎంసీ అధికారులు మాట్లాడుతూ.. "ఈ ప్రాంగణంలో ఎలాంటి వాణిజ్య ప్రయోజనాల కోసం అనుమతులు లేవు. ఫిర్యాదులు అందిన తర్వాత మేం అజయ్ దేవ్‌గణ్‌ను వివరణ ఇవ్వాల్సిందిగా కోరాం. ఆయన స్పందించకపోవడంతో నోటీసులు జారీ చేశాం" అని తెలిపారు.



3 ఇడియట్స్ సీక్వెల్ సన్నాహాలు?

ఇటీవల నిర్మాతగా వరుస చిత్రాలను రూపొందించి ప్రేక్షకుల్ని అలరించారు బాలీవుడ్ అగ్రతార ఆమిర్ ఖాన్. తాజాగా ఆయన కథానాయకుడిగా రూపొందనున్న కొత్త చిత్రాల కోసం సన్నద్ధమవుతున్నట్టు తెలిసింది. ఇందులో భాగంగానే ఆయన వచ్చే ఏడాది ఏప్రిల్‌లో '3 ఇడియట్స్' సినిమా సీక్వెల్ చిత్రీకరణని ప్రారంభించనున్నారట. "క్రికెట్ నేపథ్యంలో సాగే బలమైన భావోద్వేగ చిత్రం 'లల్కార్'(ప్రచార టైటిల్) షూటింగ్‌ని ఆమిర్ అక్టోబరులో ప్రారంభిస్తారు. ఈ చిత్రాన్ని మార్చిలోపు వేగంగా చిత్రీకరించాలని దర్శకుడు అశుతోష్ గోవారికర్ సన్నాహాలు చేస్తున్నారు. దీని తర్వాత ఆమిర్ '3 ఇడియట్స్' సీక్వెల్ షూటింగ్‌ను మొదలుపెట్టనున్నార"ని సన్నిహిత వర్గాల సమాచారం.



ఆస్వాదించడమో లేదా విమర్శించడమో మీ ఇష్టం..



నేచురల్ స్టార్ నాని నటించిన లేటెస్ట్ మూవీ 'ది ప్యారడైజ్'. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం నుంచి వచ్చిన అప్డేట్స్ అన్నీ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అంతే కాకుండా.. బ్లాక్ బస్టర్ హిట్ దసర తర్వాత నాని, ఓదెల కాంబినేషన్‌లో తెరకెక్కిన ఈ చిత్రంపై భారీ ఎక్స్‌పెక్టేషన్స్ ఉండగా.. రీసెంట్‌గా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఒకపక్క సినిమాకు హిట్ టాక్ వినిపిస్తూనే మరోవైపు ట్రోల్స్ కూడా వస్తున్నాయి. ఈ క్రమంలోనే 'ది ప్యారడైజ్'పై కురిపిస్తున్న ప్రేమపై, వస్తున్న విమర్శలపై స్పందిస్తూ ఓ స్పెషల్ పోస్ట్ పెట్టాడు నాని. 'మీ స్పందనలన్నింటినీ నేను చూశాను. మీ ప్రేమను అంతా అందుకున్నాను, అలాగే మీరు చేసిన సరదా ట్రోల్స్‌ను కూడా అంతే ఆస్వాదించాను. ప్రేక్షకులు ఈ చిత్రాన్ని తమదిగా స్వీకరించిన తీరు, అలాగే విమర్శకులు, సమీక్షకులు ఎత్తి చూపిన లోపాల నుండి కూడా పాఠాలు నేర్చుకున్న తీరు నా హృదయాన్ని ఎంతగానో ఆనందపరిచింది. నేను చెప్పగలిగేది ఇదొక్కటే, అన్నింటికీ ధన్యవాదాలు. మీకు ఒక ప్రత్యేకమైన అనుభూతిని అందించడానికి మేము ఎంతో కష్టపడి 'ది ప్యారడైజ్' చిత్రాన్ని రూపొందించాము. దానిని ఆస్వాదించడమో లేదా విమర్శించడమో మీ ఇష్టం. ఈ చిత్రం పట్ల మీరు చూపిన ఉత్సాహానికి, నాపై మీరు చూపిన అభిమానానికి నా హృదయం కృతజ్ఞతతో నిండిపోయింది' అంటూ చెప్పుకొచ్చాడు నాని.

'తడిసిపోయారా... తడి మెరిసిపోయారా.. నీ చిలిపి కలల్లో' అంటూ కథానాయిక రష్మిక.. 'చిగురు పాదాల సిరి మువ్వనై ఉంటా.. నడుపుకో నన్ను జగమంతా నీ జంట' అని హీరో విజయ్ దేవరకొండ ఇటీవలే విడుదలైన 'పందయ్యా సామీ..' పాటతో ఆకట్టుకున్నారు. వీరిద్దరూ వైవాహిక బంధంలోకి అడుగుపెట్టిన తర్వాత తొలిసారి జంటగా నటిస్తున్న 'రణబాలి' చిత్రంలోని ఈ పాట మంచి ఆదరణ పొందుతోంది. తాజాగా ఆ పాట క్లిప్‌ను రష్మిక ఇన్‌స్టా స్టోరీలో పంచుకుంటూ విజయ్‌పై తనకున్న ప్రేమను వ్యక్తపరిచారు. "అతడు పూర్తిగా నా వాడే అయినా.. తనపై నాకున్న ఇష్టం ఏమాత్రం తగ్గడం లేదు. ఇదేం విచిత్రమో.." అనే క్యాప్షన్‌ని జోడించారు. దీనికి తనదైన శైలిలో విజయ్ బదులిస్తూ.. "నేను ఎంతో అదృష్టవంతుణ్ని. జయమ్మను మిస్ అవుతాను కానీ, నువ్వు జీవితాంతం నా దగ్గరే ఉంటావు" అని ఇన్‌స్టాలో పేర్కొన్నారు. రాహుల్ సంకృత్యాన్ తెరకెక్కిస్తున్న 'రణబాలి' అక్టోబరు 16న విడుదల కానుంది. రష్మిక ఈ చిత్రంలో జయమ్మ పాత్రలో కనిపించనున్నారు.

సొంతమైనా... ఇదేం విచిత్రమో!



మెగా పబ్లిసిటీ పీక్స్.. హెల్ప్ జీరో.. షాకింగ్ రియాక్షన్ ఇస్తూ సాయి ధరమ్ తేజ్ పోస్ట్



సాయి ధరమ్ తేజ్ గతంలో తను ప్రమాదానికి గురైనప్పుడు సహాయం చేసిన వారిని మర్చిపోయాడంటూ తాజాగా ఓ సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ 'మెగా పబ్లిసిటీ పీక్స్.. హెల్ప్ జీరో' అంటూ ఓ పోస్ట్ పెట్టాడు. దీనిపై స్పందించిన సాయి ధరమ్ తేజ్... తన ఎక్స్ అకౌంట్ వేదికగా.. '#Syedabdulfarhan గురించి ప్రస్తావిస్తున్న వారందరికీ ఒక విషయం చెప్పాలి.. నేను ఇప్పటికే అతనికి ఆర్థికంగా సహాయం చేశాను. కుటుంబ బాధ్యతలు ఉన్నందున తన ఉద్యోగంపై దృష్టి పెట్టేందుకు వీలుగా, తనను ఇతర విధాలుగా ఇబ్బంది పెట్టవద్దని అతను కోరాడు. అందుకే, నాకు ఆశీస్సులు అందించిన వారందరికీ ఈ సందేశాన్ని తెలియజేస్తున్నాను. ఇప్పుడు కొందరు నన్ను వైద్యులు, అంబులెన్స్ డ్రైవర్ అండ్ ఇతర వ్యక్తుల గురించి అడగవచ్చు. స్పృహలోకి వచ్చిన తర్వాత నేను చేసిన మొదటి వీడియోలో, నా ఆరోగ్యం కోసం మద్దతు మరియు ప్రోత్సాహం అందించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపాను. ఇప్పుడు నన్ను దూషిస్తున్న వారికి కూడా నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.. మీ ఆశీస్సులు, ప్రేమ, దయను ఏ రూపంలోనైనా స్వీకరించడానికి నేను ఎల్లప్పుడూ కృతజ్ఞతతో ఉంటాను' అంటూ చెప్పుకొచ్చాడు.

అందుకే యాక్షన్ కథలంటే ఆసక్తి

"ఒక సినిమాతో అన్ని రకాల భావోద్వేగాలు ప్రదర్శించే అవకాశం చాలా తక్కువసార్లు వస్తుంటుంది. అలాంటి ఓ అరుదైన పాత్ర 'సిగ్మా'తో నాకు దక్కింది" అన్నారు ఫరియా అబ్దుల్లా. ఆమె కథానాయికగా నటించిన చిత్రమే 'సిగ్మా'. సందీప్‌కిషన్ కథానాయకుడు. జాసన్ సంజయ్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రం అక్టోబరు 2న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఫరియా మాట్లాడుతూ "ఇందులో నేను రేడియో జాకీ సామ్‌గా కనిపిస్తా. చాలా మంచి పాత్ర. తమిళనాడు సీఎం విజయ్ కుమారుడు, దర్శకుడు జాసన్‌కి దర్శకత్వంపై మంచి పట్టుంది. తమిళ ప్రేక్షకులు ఆయనపైనా, సందీప్‌కిషన్‌పైనా ఎంతో ప్రేమని కురిపిస్తుంటారు. ఆ ప్రేమ నాకూ కలిసొచ్చింది. ఆహారపు అలవాట్లు తప్ప తెలుగు, తమిళ పరిశ్రమల మధ్య నాకు వ్యత్యాసమేమీ కనిపించలేదు. నాకు అన్ని రకాల కథలూ చేయాలని ఉంటుంది. కాకపోతే నా వ్యక్తిత్వానికి యాక్షన్ బాగా నప్పుతుంది. అందుకే యాక్షన్ ప్రధానమైన కథల్లో నటించడానికి ఎక్కువగా ఆసక్తి చూపుతుంటా. నేనే కొన్ని కథల్నీ రాసుకుంటున్నా. దర్శకత్వంపై ఆసక్తి ఉంది. నేను దర్శకత్వం వహించే సినిమాలో నేనూ తప్పకుండా నటిస్తా" అని చెప్పారు.

This newspaper/periodical is published by BATHULA KUMAR RAJA from PLOT 620, ROAD NO. 34, SURVEY OF INDIA AYYAPPA SOCIETY, CHANDA NAIK NAGAR, MADHAPUR, RANGAREDDY, TELANGANA - 500204. on behalf of BATHULA KUMAR RAJA, edited by BATHULA KUMAR RAJA and printed by NAGAVARAM SREENIVAS RAO at GARUDA PRINTERS, at H.NO.2-86/1, PLOT NO 26-SP, SY NO 420, SAGAR HIGH WAY, RAGANNAGUDA VILLEGE, ABDULLAPUR MANDAL, RANGAREDDY, TELANGANA - 502510.